





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 31, డిసెంబర్, 2025




# ఆకారణంగా అంగన్వాడీల మూసివేత


వివరాలు 2 లో..


చంటి పిల్లలతో వెనుదిరిగిన తల్లి శ్యామల:

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** పోషకాహార లోపాలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమ్మకంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో విప్లవాత్మక మార్పులు చేపట్టింది. 2047 నాటికి శిశువుల్లో పోషకాహార లోపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముందుకు దూసుకుపోతున్న క్రమంలో కొందరు సూపర్ వైసర్ల కారణం వలన అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు దర్శనం ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు ఉదయాన్నే పనులకు వెళ్లడం వల్ల తమ చిన్నారులకు సరైన సమయంలో సమతుల్యమైన పోషణ అందించే అవకాశం ఉండడం లేదు. దీని ఫలితంగా చాలామంది పిల్లలు పోషకాహారం అందక ఎత్తుకు తగ్గ బరువు లేకుండా, వయసుకు తగిన ఎదుగుదల లేక ఇబ్బందులు పడుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### పోలీస్ కమిషనర్



**ఖమ్మం సూర్య న్యూస్ :** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు.


2వ పేజీలో...




## భద్రాచలంలో ఘనంగా ముక్కోటి వైకుంఠ వేడుక



- భద్రాచలంలో కనులపండుగా ఉత్తరద్వార దర్శనం...
- విష్ణువు అవతారంలో సాక్షాత్కరించిన శ్రీరాముడు..
- ఉత్తర ద్వారా నుండి స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు దంపతులు..
- ముక్కోటిఏకాదశికి భారీగా తరలివచ్చిన భక్తులు..
- భక్తులతో కిక్కిరించిన రామాలయం..

**భద్రాచలం ఆర్‌సి సూర్య (మేజర్ న్యూస్)-** ఏకువ జామున... అమృత ఘడియల సమయాన... వైకుంఠ రాముని దర్శనం కోసం నిరీక్షిస్తున్న వేళ రామాలయ ఉత్తర ద్వారం ఒక్కసారిగా తెలుసుకుంది.. ఘల్లు ఘల్లు మంటూ గంటల సవ్వడి పండితుల వేదగోష సందడి... సాంబ్రాణి పొగల గుమగుమలు.. గరుడ వాహనంపై భద్రగిరి రాముడు.. గజ వాహనంపై సీతమ్మవారు, హనుమంత్ వాహనంపై లక్ష్మణస్వామి సాక్షాత్కారం.. శ్రీరామ జయ రామ అంటూ ఆకాశం భూలోకం


2లో




- రైతులకు మరింత మేలు చేసే వైవిద్యమైన పంటలను ప్రోత్సహిస్తూ రుణ విధానాలు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటల వారీగా రుణ పరిమితుల ఖరారు
- ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు 2026%-%27 సంవత్సరానికి వ్యవసాయ రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

## రైతులకు న్యాయమైన రుణ పరిమితులు నిర్ణయించడమే లక్ష్యం




2లో

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : పోలీస్ కమిషనర్

మొదటి పేజీ తరువాయి

మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసులు జరగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందన్నారు.

## తిరుమల శ్రీవారి దర్శించుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె దంపతులు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** వైకుంఠ ఏకాదశి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మంగళవారం దర్శనం చేసుకున్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి దర్శనం కలగడం అదృష్టంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని సేవించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, రైతులు, యువత, మహిళలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని కోరుకున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తి పరవశులయ్యారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే జారె దంపతులు తిరుమలలో దర్శనం చేసుకున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులతో మరింత ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## సిపిఐ, ప్రజాసంఘాల్లో 30 మంది యువకులు చేరిక



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం పట్టణ పరిధిలో 50వ డివిజన్, మున్సిపల్ 28వ వార్డు (నెహ్రూ బస్తి, రామాటాకీస్) ఏరియాకు చెందిన 30 మంది యువకులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో మంగళవారం సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కార్యక్రమంలో యువకులు స్టాలిన్, సాయి, కార్తీక్, జేమ్స్, అమ్ములు, సంజయ్ తదితర 30మంది యువకులకు సాబీర్ పాషా ఎర్ర కందివాకప్పి పార్టీ, ప్రజాసంఘాల్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ యువకుల చేరికతో 50వ డివిజన్లో సిపిఐకి మరింత బలం పెరిగిందని, నూతనంగా చేరిన యువకులు డివిజన్ పరిధిలో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిస్కారాని కృషిచేయాలని, అదేవిధంగా పేదవర్గాల సేవలందించి చేరువకావాలని సూచించారు.

# ఆకారణంగా అంగన్వాడీల మూసివేత

మొదటి పేజీ తరువాయి

ఈ సమస్యను అధిగమించడం, పిల్లలలో పోషకాహార లోపాలను సవరించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రణాళిక ప్రకారం.. అంగన్‌వాడీలో ప్రస్తుతం తెలంగాణ అంతటా 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి, అనుబంధ పోషకాహార కార్యక్రమం కింద మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సేవలు అందిస్తున్నాయి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్ ద్వారా మహిళలు, పిల్లలకు సమగ్ర పోషకాహారాన్ని అందించడంలో ప్రభుత్వం నిమగ్నమైనది. ప్రభుత్వ విధానాలను లెక్కచేయకుండా భద్రాద్రి కొత్తగూడెం, లక్ష్మి దేవిపల్లి మండలం, కారుకొండ రామవరం లోని సుమారు మూడు అంగన్వాడీ కేంద్రాలను ఒకేరోజు మూసి వేయడం జరిగింది. కేంద్రానికి వచ్చిన బాలింతలు, పిల్లలు గంటల తరబడి వేచి చూసే పరిస్థితి నెలకొంది. అంగన్వాడీ సూపర్ వైజర్ కి ఫోన్ చేసిన ఎలాంటి స్పందన లేదని స్థానికులు, మహిళలు తెలిపారు. కనీసం ఆయా కూడా అందుబాటులో లేక వారు అవస్థలు పడవలసి వచ్చిందని వారు తెలిపారు. నడవలేని నిస్సహాయత స్థితిలో ఉన్న బాలింతల పరిస్థితి వర్ణనాతీతం అనే చెప్పాలి. ఇప్పటికేనా ఇలాంటి విధానాలను అవాలంబిస్తున్న ఉపాధ్యాయులను, సూపర్ వైజర్ల పై చెర్యలు తీసుకోవాలనీ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### చంటి పిల్లలతో వెనుదిరిగిన తల్లీ శ్యామల:



అకారణంగా అంగన్వాడీ బడులు మూసివేయడం సరైన పద్ధతి కాదు. ముందుగా సమాచారం అందించాలి. ఇద్దరు పిల్లలతో ఎండలో గంటల తరబడి ఎదురు చేసాం. తక్షణమే వీరిపై చెర్యలు తీసుకోవాలి.



### సూపర్ వైజర్ సమాధానం కూడా ఇవ్వడం లేదు

### గ్రామస్తులు బానోతు కుమారి:

అంగన్వాడీ కేంద్రం కోసం ఫోన్ చేసిన సమాధానం ఇవ్వడం లేదు. పర్యవేక్షణ లేకపోవటం వల్లనే ఇలాంటివి జరుగుతున్నాయి. సూపర్ వైజర్ లపై ఉన్నతధికారులు చర్యలు తీసుకోవాలి. క్రమశిక్షణ చర్యల క్రింద తక్షణమే విధుల నుండి తొలగించాలి.

# భద్రాచలంలో ఘనంగా ముక్కోటి వైకుంఠ వేడుక











మొదటి పేజీ తరువాయి

ఒకటి అయ్యేలా భక్తుల కరతాల ధ్వనులు. భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుక వైభవంగా జరిగింది. శ్రీరాముని దర్శనం కోసం భక్తులు తీవ్ర చలిని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో భక్తులు భద్రాచలం చేరుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనం అంటే వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకోవడం దీనివలన జన్మ రహిత్యం లభించి మోక్షం కలుగుతుందని భక్తులు ప్రగాఢ విశ్వసం. ఇది ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే అరుదైన పవిత్రమైన దర్శనం భక్తులు ఈ రోజున స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా అపారమైన పుణ్యం పొందుతారని భక్తులు చెప్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున భద్రాచలంలో కనుల పండుగా జరిగిన ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని చూసి భక్తులు తరించిపోయారు. శ్రీరాముని దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రాగా .. భద్రాచలం ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు సతీసమేతంగా ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు.

### ముక్కోటి వైకుంఠ వేడుక సాగింది ఇలా....

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరుపుతున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయన మహోత్సవములో భాగంగా మంగళవారం తెల్లవారుజాము స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం వేడుక జరిగింది. పవిత్ర పావన గౌతమి నది తీరం నుంచి తెల్లవారుజామున అర్చక స్వాములు తీర్థ బిందెను తీసుకొచ్చారు. ఆలయ సంప్రోక్షణ జరిగింది స్వామివారికి ఆరాధన ఆరాగింపు నిర్వహించారు సంప్రదాయ బద్దంగా స్థానిక తాసిల్దార్ కు ఆలయం మర్యాదలు చేశారు. గరుడ వాహనంపై శ్రీరామచంద్రుడు గజవాహనపై సీతమ్మవారు అనుమంతు వాహనంపై ఆంజనేయస్వామి వారు మరికొన్ని వాహనాలపై అండాలు అమ్మవారు అల్వార్లను ఊరేగింపుగా ఉత్తర ద్వారం వద్దకు తీసుకువచ్చారు. ఉత్తర దూరం వద్ద చేరుకున్న భక్తులు స్వామి వారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. ఈలోగా ఘల్లు ఘల్లు మంటూ గంటలు మారుమోగుతుండగా ప్రజా భజంత్రీల సందడి వేద పండితుల మంత్రోచ్చారణలు మిన్నంటుతుండగా ఒక్కసారిగా ఆలయ ఉత్తర దూరం చేసుకుంది స్వామి వారిని వీక్షించిన భక్తులు తన్మయానికి లోనయ్యారు. శ్రీరామ జయరామ అంటూ భక్తులు ఆధ్యాత్మిక సంద్రములో ఓలలాడారు వేద పండితులు అర్చక స్వాములు సందర్భంగా ఇన్స్ట్రక్షన్ ఆరాధన పుణ్య వాహనం దుర్వాసన వేద విన్నపము శ్రీరామ సంపుటి పట్టించారు భక్తులకు హారతులు ఇచ్చారు. రాజ్యాంగం వేడుకను కనులారా తిలకించిన భక్తులు పునీతులయ్యారు తదుపరి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పొదెం వీరయ్య, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ జితేసిపి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, ట్రైనీ కలెక్టర్ సొరబ్ శర్మ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటిడిఏ,పిఓ బి,రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థాన ఈఓకె, దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, ఎంపీడిఓ బొ గ్గ నారాయణ, వివిధ శాఖల ఉన్నత అధికారులు, ఆలయ ఉద్యోగులు వేద పండితులు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 31, డిసెంబర్, 2025

# ఆలయ పనులతో అభివృద్ధికి శ్రీకారం

### టేకుల చెరువు సర్పంచ్ బోళ్ళ సైదమ్మ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – రామాలయ పనులతో టేకుల చెరువు గ్రామ పంచాయతీలో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు టేకుల చెరువు సర్పంచ్ బోళ్ళ సైదమ్మ అన్నారు. మంగళవారం గ్రామంలోని రామాలయం ప్రహరీ గోడ పనులను సర్పంచ్ బోళ్ళ సైదమ్మ, ఉప సర్పంచ్ ఇస్లావత్ రవి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు గ్రామంలోని అభివృద్ధి పనులు చేప డతామన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత పార్టీలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా తమ పాలక మండలి పనిచేస్తుందని పేర్కొన్నారు. గ్రామంలోని ఎనిమిది వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇస్లావత్ రవి, వార్డు సభ్యులు బోళ్ళ శ్రీశైలం, కాకా రాఘవమ్మ, లావూడియా వీరన్న, తేజావత్ కుఫ్రీయా, గ్రామ పెద్దలు పాండవుల రామానాధం, బుర్ర వెంకన్న,రాము, ఉపేందర్, జక్కుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాగుపల్లిలో వైభవంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం..

### అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు..





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో లక్ష్మీనారాయణ స్వామి వారి దేవాలయములో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి విగ్రహాలను శేష పాన్పుపై అలంకరణ చేసి ఉత్సవమూర్తుల ద్వారా ఉత్తర ద్వారా నుండి భక్తులకు దర్శన భాగ్యాన్ని కలిగించారు. ఉత్తర ద్వార దర్శనం అనంతరం ప్రత్యేక కోలాట బృందం చే స్వామి లక్ష్మీనారాయణ స్వామి వారి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి ఆలయ బాధ్యులు నాగుపల్లి పరిసర ప్రాంత గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్తర దర్శన కార్యక్రమాన్ని తిలకించారు.


# వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు విజయవంతం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..



**భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వంతో నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు, మొదటి ప్రధాన ఘట్టంగా తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటి ల్ అన్నారు. సుధీర వివిధ దూర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు ఏ లాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముక్కోటివైకుంఠ ఏకాదశి మహోత్సవాలు నిర్వహించుటకు సహకరించిన జిల్లా యంత్రాంగానికి పాత్రికేయులకు, భక్తులకు ప్రత్యేకమైన కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీతారాములను దర్శించుకున్న దారా యుగంధర్ దంపతులు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అర్బన్ కాలనీలో ఉన్న రామాలయాన్ని గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్, ఆర్యవైశ్య జిల్లా నాయకులు దారా యుగంధర్ రోహిణి దంపతులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం రామాలయం కమిటీ ఆధ్వర్యంలో దారా యుగంధర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. రామాలయాన్ని దర్శించిన వారిలో దారా యుగంధర్ దంపతులతో పాటు మండల ఆర్యవైశ్య నాయకులు జంగాల సర్వేశ్వరరావు దంపతులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో మండల అధ్యక్షులు బానోత్ భోజ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని,పండిట్ పిఈటీలకు అప్గ్రేడేషన్ చేయాలని,సిఆర్ టిలకు డైలీ వర్కర్లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థకు మూల స్తంభాలైన సిఆర్టిలు ఏళ్ల తరబడి సేవలందిస్తున్నప్పటికీ వీరికి తగిన ప్రయోజనాలు కలగకపోవడం తీవ్ర అన్యాయమని గిరిజన విద్యాభివృద్ధిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. కావున ప్రభుత్వం సమస్యలను సాను కూలంగా పరిగణించి తక్షణమే స్పష్టమైన నిర్ణయాలు తీసుకొని ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణకు సిద్ధంగా ఉంటామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ నరేష్, ఉపాధ్యాయులు బాలు, భద్రు, వార్డెన్ ఈసం రవీందర్, బాబు, రవికుమార్,లక్ష్మయ్య, బాలకృష్ణ, సోమేశ్వర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో మెడికల్ మాఫియా





### అనుమతుల్లేని షాపుల లైసెన్స్ రద్దు చేయాలి

### దోపిడీకి గురవుతున్న సామాన్య ప్రజలు

### రోగం కంటే మందుల ఖర్చుతో జనం కృంగిపోతున్నారు

### డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** – ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరు ఏరియాలో మెడికల్ మాఫియా రెచ్చిపోతోందని.. అధిక ధరలతో సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ రోగుల జేబులు ఖాళీ చేసే విధంగా మెడికల్ షాపులు ఇష్టారాజ్యంగా మందుల ధరలు వసూలు చేస్తున్నా, సంబంధిత అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల జాబితాలను బహిరంగంగా ప్రదర్శించకుండా, ఇష్టానుసారం ధరలు వసూలు చేయడం పేద ప్రజలపై జరుగుతున్న ఆర్థిక దాడిగా ఆయన అభివర్ణించారు. డాక్టర్ ఫీజు వంద రూపాయలే ఉన్నా, మందుల ధరలు వేల రూపాయలకు చేరుకోవడం అన్యాయమని అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లే సామాన్య ప్రజలు చికిత్స కంటే మందుల ఖర్చుతోనే కుంగిపోతున్నారని పేర్కొన్నారు. ధరల నియంత్రణకు సంబంధించిన నిబంధనలు కాగితాలకే పరిమితమవుతున్నాయని.. అమలు కావడం లేదని విమర్శించారు. సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం పలు అనుమానాలు తావిస్తోందన్నారు. తక్షణమే ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి, అకస్మాత్తు తనిఖీలు నిర్వహించాలని, అధిక ధరలు వసూలు చేసిన మెడికల్ షాపులపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోగుల నుంచి అధికంగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేసి, అధికారుల పనితీరుపై కూడా సమగ్ర విచారణ జరపాలని సూచించారు. మందుల ధరలపై ఫిర్యాదులు స్వీకరించే ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, ప్రజల ఫిర్యాదులకు 24 గంటల్లో స్పందించే వ్యవస్థను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ మాఫియాకు రాజకీయ అండదండలు ఉంటే అవి కూడా బయటపడతాయని స్పష్టం చేశారు. పేదల ఆరోగ్యం వ్యాపారం కాదని, ఇకపై ఈ దోపిడీని సహించేది లేదని ఆయన తేల్చిచెప్పారు. తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. మెడికల్ మాఫియాపై ప్రభుత్వము యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని గురిజాల గోపి డిమాండ్ చేశారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు...







### ఆలయానికి పోటెత్తిన భక్తులు ..

### కేరళ వాయిద్యాల బృందంతో గ్రామ సేవ...

### బాలాజీ స్వాముల ఇరుముడి స్వామివారికి సమర్పణ...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**– మండలంలోని పలు గ్రామాల్లోని వైష్ణవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారుజామునుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలిరావడంతో, దర్శనం కోసం ఆలయాల్లో భక్తులు క్యూ లైన్ లో నిలబడవలసి వచ్చింది. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, మొక్కుబడులు చెల్లించారు. భక్తులకు తీర్థ ప్రసా దాలను అందజేశారు. స్వామివారి గ్రామ సేవలో ఆలయ సిబ్బంది కేరళ వాయిద్య బృందాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు స్వామివారిని దర్శించుకోవడంతోపాటు కేరళ వాయిద్య బృందం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో తొలిసారి కేరళ వాయిద్య బృందం నృత్యాలకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని పలగాని నరసింహారావు గురుస్వామి ఆధ్వర్యంలో బాలాజీ మాలధారణతొ 41 రోజు దీక్ష చేసి ముక్కోటి రోజు స్వామివారికి ఇరుముడిని సమర్పించారు. అనంతరం మాలధారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

# సీపీఐ నూరేళ్ల ముగింపు వేడుకను ఉత్సాహ జరుపుకుందాం

**ఖమ్మం కేంద్రంగా జనవరి 18న సిపిఐ శత వసంతాల భారీ బహిరంగ సభ**

**జనవరి 3నుండి 7వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత**

**ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ఖమ్మం కేంద్రంగా జనవరి 18న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని గణేష్ సాయి ఫంక్షన్ హాలో పాల్వంచ మండల, పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లును కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని తలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఖమ్మం బహిరంగ సభ జయప్రదం కోరుతూ జనవరి 3నుండి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు తలిపారు. సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజా, వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వరక అజిత్, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, డి చెన్నయ్య, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, ఎస్ఏ రెహమాన్, వల్లపు యాకయ్య, జకరయ్య, బివి సత్యనారాయణ, తంతనపల్లి వెంకన్న, నాలా మల్లేష్, బాబురావు, జీ రవి, వేములపల్లి శ్రీను, చిల్ల కృష్ణ, ఉండ్రాతి రవి, ఆవుల సతీష్, కోటి తిరుపతయ్య, వేములపల్లి రాజాశేఖర్, బానోతు రంజిత్, రవి జర్పుల మోహన్, మలోత్ హరి, తేజవత్ వినోద్, చంచల్పురి శ్రీను, అమృతరావు, చందూలాల్, సీపీఐ సర్పంచులు, ఉప్ప సర్పంచులు వార్డు సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి ఎమ్మెల్యే జారె

**నియోజకవర్గ ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు**



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** 2026 నూతన ఆంగ్ల సంవత్సరం మరో రెండు రోజుల్లో రానున్న నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. అదే సమయంలో డిసెంబర్ 31 రాత్రి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లరి అనవసరమైన గొడవలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.

# సిపిఐ ఉద్యమ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జనవరి 18న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సావాలు**

**ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ల ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలి**

**3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఐ వందేళ్ల ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగిన సిపిఐ పట్టణ విస్తృత జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఈ చారిత్రక ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొనాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు భావజాలం మరింత అవసరమని, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఉత్సావాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచార జత కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, పట్టణ నాయకులు నేరెళ్ల రమేష్, గొనె మణి, విజయలక్ష్మి, వంగ వెంకట్, గడ్డం రాజయ్య, ఎండి యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గోపి కృష్ణ, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, గుత్తుల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోశాల నిర్మాణానికి సర్పంచ్ భూమి పూజ...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో మంగళవారం గోశాల నిర్మాణానికి సర్పంచ్ లాకావత్ లక్ష్మి భూమి పూజ చేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ ఆలయంలో గోశాల లేకపోవడంతో ఆలయ గోవులు చాలా ఇబ్బందులు పడుతున్నాయని, ఆలయ మాజీ చైర్మన్- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన రూ 5లక్షల విరాళం అందజేస్తున్నారని, మిగతావి దాతల సహకారంతో నిర్మాణం చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజీనామా



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** తన వ్యక్తిగత, ఆర్థిక కారణాలతో కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 25 సం నుండి కాంగ్రెస్ పార్టీ లో సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా మండల అధ్యక్షుల స్థాయికి ఎదిగానని తన వ్యక్తిగత, ఆర్థిక కారణాల వలన కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని, తనమీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవి ఇప్పించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాటి నుండి నేటి వరకు తనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు అని నేటి నుండి కాంగ్రేస్ పార్టీ లో సామాన్య కార్యకర్తగా కొనసాగుతానని తెలియజేశారు.

# స్వామివారిని దర్శించుకున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి ఉత్తర ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను రంగురంగుల దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ పసుమర్తి రామభద్రం కుసుమ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోని స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెం నకు చెందిన చిప్పనపల్లి రవీంద్ర (29)కనిపించటం లేదని కేసు నమోదు చేశారు. ఎస్ఐ యయాతి రాజు కథనం ప్రకారం పేరాయిగూడెం చిప్పనపల్లి రవీంద్ర అనే వ్యక్తి మూడు నెలల నుండి మద్యనికి బానిస అయ్యాడని కుటుంబ బాధ్యతలు ఏమి పట్టించుకోకుండా భార్యను తిడుతూ,శారీరకంగా హింసిస్తున్నడని,పెద్ద మనుషులలో పెట్టి మందలించిన ఎటువంటి ప్రయోజనం లేక పొగా,ఆదివారం సాయంత్రం ఫుల్లుగా మద్యం సేవించి తనను కొట్టి ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయాడని,ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావటంతో చిప్పనపల్లి రవీంద్ర భార్య చిప్పనపల్లి నాగేశ్వరీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 31, డిసెంబర్, 2025

# జిల్లాస్థాయి ఆటల పోటీలలో సత్తాచాటిన గుండాల గురుకుల పాఠశాల విద్యార్థులు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మంగళవారం పాల్వంచలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీలలో పిఎం శ్రీ గుండాల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వాలీ బాల్, ఖో–ఖో లో ప్రథమ స్థానంలో, షార్ట్పుట్ లో ద్వితీయ స్థాయిలో నిలిచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా పతకాలు గెలిచి రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్ విద్యార్థులను అభినందించారు.ఇదే విధంగా రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో కూడా గెలిచి, పాఠశాల పేరును మరింత రాష్ట్రస్థాయిలో నిలిచేలా చేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోష్న దేవి, పాఠశాల పిఈటి గుగులోత్ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు ఆకాక్షించారు.

# రామాలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వారం గుండా భక్తులకు సీతారాములు ధరశనమిచ్చారు. అనంతరం కోలాట డప్పు వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు పురవీధుల గుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాకులు గౌరిశెట్టి నాగభూషణరావు, అబ్బు నాగేశ్వరరావు, గౌరిశెట్టి శ్రీనివాసరావు, నరెడ్ల వెంకన్న, బూరుగడ్డ రాములు, సంక ప్రభాకర్,శ్రీను, మంత్రి కృష్ణార్జున్, మండలోజు బుచ్చమాచారి, తెలగాని పురుషోత్తం, పానుగంటి నరసింహారావు, నువ్వుల నరసింహారావు, కృష్ణయ్య, తులం ముత్తిలింగం, నరెడ్ల బిక్షం,ఉత్సవ కమిటీ నరెడ్ల ప్రవీణ్ కుమార్,శోభన్ బోడకుంట్ల బిక్షం,వినోద్ రంజిత్, ప్రశాంత్,సంపత్, కందిమల్ల సతీష్,నరేడ్ల రాంబాబు, గుంతోజు శివ, నరెడ్ల శివ, నాగరాజు,వినీత్, రామకృష్ణ, నరేష్, సతీష్, మహిళా భక్తులు కందిమల్ల స్వరూప, అబ్బు జానకమ్మ, గౌరిశెట్టి విజయ, లలిత, లక్ష్మి, సుధారాణి, మందాకిని ఝాన్సీ రమా, సుజాత,పూజ అరుణ, ప్రియాంక, నీలిమ, ఉమాదేవి, స్వరూప, భవాని, రాజరాజేశ్వరి, దేవి,మమత తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోండి

### పదోన్నతులు సాధించు కొండి

### ఎస్ఓటు జిఎం బి శ్రీనివాసచారి



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవడం ద్వారా పదోన్నతులు సాధించుకోవాలని తద్వారా ఉద్యోగోన్నతి సులభతరం అవుతుందని మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జిఎం బి. శ్రీనివాసచారి స్పష్టం చేశారు. మంగళవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీలో జరిగిన మేనేజ్మెంట్ ట్రైనీ(మైనింగ్), జెఎంఈటి అంతర్గత అభ్యర్థులకు పేస్ – 2 వ్రాత పరీక్ష మరియు మౌఖిక అర్హత పరీక్షలకు ఆయన ఏరియా అధికార ప్రతినిధి డీజిఎం పర్సనల్ సలగల రమేష్లు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులైన మేనేజ్మెంట్ ట్రైనీ అభ్యర్థులకు అండర్ మేనేజర్ అర్హత ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) జేఎంఈటి అభ్యర్థులకు ఓవర్ మెన్ మరియు మైనింగ్ సర్దార్ సర్టిఫికెట్ పొందుటకు అర్హులని వారు తెలిపారు.సర్టిఫికెట్స్ సంబంధిత అభ్యర్థులకు ఉద్యోగోన్నతిలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.వ్రాత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను వారు అభినందించారు. ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎంవీటిసి మేనేజర్ జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలు

### చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలి రావాలి

### ప్రతి కమ్యూనిస్టు కుటుంబం ఉత్సవాల్లో పాలుపంచుకోవాలి

### జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలో గల సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల విస్తృత జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. కె .సాబీర్ పాషా పాల్గొని ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర కార్మిక, కర్షక, పేద , బడుగు ,బలహీన వర్గాల ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని , ఖమ్మంలో జనవరి 18న జరిగే సిపిఐ వందేళ్ల బహిరంగ సభకు చుంచుపల్లి మండలం నుండి భారీగా తరలిరావాలని ఆయన కోరుతూ ,ప్రతి కమ్యూనిస్టు కుటుంబం వందేళ్ళ ఉత్సవాల్లో పాలు పాలుపంచుకోవాలన్నారు. వందేళ్ల ఉత్సవాల ప్రచారంలో భాగంగా జనవరి 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార జాతా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతా ద్వారా సిపిఐ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన వారికి సూచిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ముందుండి పోరాడుతుందన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# పారిశుద్ధ్య పనులపై ఫోకస్





### ఒక్క మెసేజ్ తో సమస్య క్లియర్

### గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తా...

### సర్పంచ్ శ్రీకాంత్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొంది, నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన బాదావత్ శ్రీకాంత్ నాటి నుంచి ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నాడు. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న, పారిశుద్ధ్య పనులపై ఫోకస్ పెట్టాడు. ఏ వార్డులోనైనా ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న పారిశుధ్యం, డ్రైనేజీలపై, గ్రూపులో చిన్న మెసేజ్ పెట్టిన వెంటనే స్పందించి ఆ వార్డులోని చెత్త తొలగించడంతోపాటు, డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను తీసి వేయించి, ప్రజలచే మన్నలను పొందుచున్నాడు. గ్రామ పంచాయతీలో బోర్ పని చేయకపోవడంతో గత నాలుగు రోజులనుంచి పంపులు రాకపోవడంతో ప్రజల ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి నివారించేందుకు సర్పంచ్ స్పందించి ట్యాంకర్లతో ప్రజలకు నీటి సరఫరా చేయించాడు, గ్రామ పంచాయతీకి నూతన బోర్డు ఏర్పాటు చేయించాడు, పంచాయతీ సరిహద్దులు బైపాస్ రోడ్డు మరియు స్మశాన వాటిక మూలమలుపులో చాలా వాహనాలు ప్రమాదాలకు అవకాశం ఉన్నందున, తానే దగ్గరుండి జెసిబి తో ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలను తీసివేయటంతో పాటు, పారిశుద్ధ పనులను చేయిస్తున్నాడు. గతంలో సంవత్సరాలు పిన్ని ఎంపీపీ గా పనిచేసి ఉన్నందున, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి అడుగుజాడల్లో ప్రయాణిస్తున్నాడు. పిట్ట కొంచెం కూతగనం అన్నట్లుగా పిన్న వయసులో సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకుపోతున్నాడు. ప్రజలచే శభాష్ శ్రీకాంత్ అని కొని ఆడుచున్నారు. అలాగే ఐదు సంవత్సరములు పరిపాలనలో మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాడాని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మణుగూరులోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని వెయ్యి మంది విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, హైజినిక్ కిట్లు, టాయ్స్ ను మంగళవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓజి స్వర్ణ జ్యోతి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు,ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ స్కూల్ హెచ్ఎం జి నాగశ్రీలు పాల్గొని వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడము విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో శుభ పరిణామం అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేసి భావి భారత పౌరులను తయారు చేసే విద్యాలయాలకు చేయూతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విధానాన్ని బట్టి వారి సేవలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు ఎంతో కాలంగా చూస్తున్నామని మాటల్లో కాక చేతుల్లో వారి కార్యక్రమాలు ఉంటున్నాయని వారితో పాటు మేము కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతామని సర్పంచ్, ఉప సర్పంచ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ మణుగూరు బ్రాంచ్ ఇంచార్జ్ పుల్లారావు, హరీష్ మల్లేశ్వరరావు, మైపా సురేష్ స్కూల్ సిబ్బంది, వార్డ్ మెంబర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోండి

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### డిఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్) –** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని డిఎస్పీ రవీందర్ రెడ్డి,సి ఐ నాగబాబు లు కోరారు. మణుగూరు సబ్ డివిజన్ డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు ఉంటాయన్నారు. నూతన సంవత్సర వేడుకలు నేపథ్యంలో డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు, వినియోగిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుప డితే వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సరం జరుపుకోవాలి

### జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

### డ్రగ్స్, గంజాయి సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు

### మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకండి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్) –** శాంతియుత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించే ఏ కార్యక్రమమైనా తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్సులు వినియోగిస్తే ఎలాంటి ఉపేక్ష ఉండదని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఫోటోలు, సందేశాలు పంపి బ్యాంక్ ఖాతాల నుంచి నగదు కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, మెసేజ్‌లు ఓపెన్ చేయవద్దని ప్రజలను విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు అంటూ అర్ధరాత్రి పూట టపాసులు, మైకులు అధిక శబ్దంతో వినియోగించి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డీజేలు పూర్తిగా నిషేధమని, నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయించకూడదని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ప్రమాదం సంభవిస్తే సంరక్షకులపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని, తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, భద్రంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి బియ్యం.. పప్పు పంపిణీ





**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏ.పి సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత డయాబెటిక్, బిపి స్క్రీనింగ్ టెస్టులు మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు వితరణగా అందజేశారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వద్ద కేక్ కటింగ్ మరియు వివిధ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ జూనియర్ కాలేజ్ నందు మధ్యాహ్న భోజనం పథకం కొరకు లయన్ ఐనంపూడి ఆదిత్యన్, డాక్టర్ జయశ్రీలు వంద కేజీల రైస్ మరియు యాభై కేజీల కందిపప్పును అందజేశారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ మణుగూరు లయన్స్ క్లబ్ మణుగూరు విజన్,లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్,లయన్స్ క్లబ్ అశ్వాపురం గ్రేటర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛార్టర్ ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, జెడ్ సి లయన్ మొత్తంశెట్టి నాగేశ్వరావు, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ ఎన్. సత్య ప్రకాష్, లయన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్ , సెక్రటరీ కృష్ణ, ట్రెజరర్ కిరణ్, లయన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వర రావు, డిసి డాక్టర్ సమ్మయ్య, సభ్యులు రాంబాబు , కూరాకుల శ్రీనివాస్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాచీన రోమన్ దేవుడు 'జానస్'

### ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిచెందిన ఆంగ్ల నూతన సంవత్సరం

### అందరి నోట్లో జనవరి 1 , న్యూ ఇయర్స్ డే



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రతీ సంవత్సరం జనవరి 1 వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకొనే ఆంగ్లనూతన సంవత్సరం (ఇంగ్లీష్ న్యూ ఇయర్స్ డే ) ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ఈ నూతన సంవత్సరవేడుకల వెనుక కొన్ని వేల సంవత్సరాల చరిత్ర ఉంది. వాటి వివరాల ప్రకారం క్రీస్తుపూర్వం 2000 లో అంటే సుమారు 4000 వేల సంవత్సరాలక్రితం నూతన సంవత్సరవేడుకలు పురాతన బాబిలోనియా లో ప్రారంభమయ్యాయి. అప్పట్లో మార్చినెలలో వసంతకాలం ప్రారంభసమయంలో వసంత విషవత్తు ( స్ప్రింగ్ ఈక్వినాక్స్ ) ' అకిటు ' అనే పేరుతో 11 రోజులపాటు ఈ పండుగను జరుపుకునేవారు. పంటలసాగు ప్రారంభానికి ఇది సూచికగా ఉండేది. పాత రోమన్ క్యాలెండరు లో కేవలం 10 నెలలు ( 304 రోజులు ) ఉండేవి. అప్పట్లో సంవత్సరం మార్చి నెలతో ప్రారంభమయ్యేది. అయితే కాలక్రమేణా మార్పులు జరిగాయి. క్రీ. పూ. 45 లో జూలియస్ సీజర్ ' జూలియన్ క్యాలెండరు' ను ప్రవేశపెట్టారు. ఆయన ' జానస్ ' అనే రోమన్ దేవుడి గౌరవార్థం జనవరిని మొదటి నెలగా ప్రకటించారు. ఈ దేవుడికి రెండుముఖాలు ఉంటాయి. ఒకటి గతాన్ని చూస్తే, మరొకటి భవిష్యత్తును చూస్తుంది. మధ్యయుగంలో క్రైస్తవమతం వ్యాప్తిచెందాక జనవరి 1 తేదీన కాకుండా మార్చి 25 లేదా డిసెంబర్ 25 న కొత్త సంవత్సరం జరుపుకునేవారు. 1582 లో పోప్ గ్రెగొరి %శ×××% జూలియన్ క్యాలెండరులోని లోపాలను సరిదిద్ది గ్రెగోరియన్ క్యాలెండరు ను అమలులోకి తెచ్చారు. దీనిద్వారా జనవరి 1 వ తేదీ అధికారికంగా నూతన సంవత్సరదినం గా స్థిరపడింది. భారతదేశంలో జనవరి 1 నే కాకుండా ప్రాంతీయంగా మరియు ఖగోళశాస్త్రప్రకారం వేర్వేరు సమయాల్లో నూతనసంవత్సరాలు జరుపుకుంటారు. తెలుగుప్రజలు చైత్రమాసం మొదటిరోజున ( చైత్రశుద్ధ పాడ్యమి ) ఉగాదిని కొత్త సంవత్సరంగా జరుపుకుంటారు. ఇది వసంతఋతువు ప్రారంభసూచిక. నేడు ఆంగ్లసంవత్సరం ( ఇంగ్లీష్ న్యూ ఇయర్ ) ఒక అంతర్జాతీయపండుగగా మారింది. కొత్తసంవత్సరం కొత్త లక్ష్యాలు నిర్ధారించుకోవటం, కొత్త నిర్ణయాలు తీసుకోవటం ఒక ఆచారంగా మారింది. నూతన సంవత్సరం పాతజ్ఞాపకాలను వదిలి కొత్త ఆశలతో జీవితాన్ని ప్రారంభించే ఒక సుదినం.

# ఎరువులకు కొరత లేదు

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు



**మణుగూరు ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్) –** ఎరువులకు కొరత లేదని, ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి బాబురావు తెలిపారు. మంగళవారం మండలంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులందరికి ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమవుతుండడంతో పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు సమకూర్చడం జరిగిందన్నారు. త్వరలోనే రైతు యాప్ ద్వారా ఇంటి నుండే రైతులకు కావాల్సిన ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు మండల వ్యవసాయశాఖ అధికారి రాహుల్ రెడ్డి, ఏఈఓ కొమరం లక్ష్మణరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి గుట్టలపై కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు సందడి...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు శివారు కనిగిరి గుట్టలను మంగళవారం అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు, పెద్దిరెడ్డిగూడెం ఉపసర్పంచ్ వేముల నరేష్ బాబు స్నేహితులతో కలిసి సందర్శించి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన కనిగిరి గుట్టలను అంత కలియతిరిగి ప్రకృతి ఒడిలో కాసేపు సేద తీరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కనిగిరి గుట్టలు పచ్చని చెట్లు మధ్య పారే శాలఏరు, అడవి మధ్య రహదారులు ఎంతో సుందరంగా రమణీయంగా ఉన్నాయని, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ ప్రాంతాన్ని పర్యటిక ప్రాంతంగా గుర్తింపు తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, కనిగిరి గుట్టలు మినీ అరకు ప్రాంతంలా ఉందని, మానవ రోజువారీ జీవితంలో ఎంతో ఒత్తిడి ఆందోళన ఉంటుందని అలాంటివారు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తే ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ ప్రాంతాన్ని చూడదగ్గ ప్రకృతి ప్రాంతం అన్నారు. ఆయన వెంట పలు మండలాల యువజన అధ్యక్షులు, మిత్రులు, తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోండి

### ఇల్లందు సిఐ టి.సురేష్



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు మండల, పట్టణ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను మీ మీ కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ కోరారు. ముఖ్యంగా యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దనీ,అలా చేస్తే ఉపయోగించిన వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయనీ, పైగా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసినట్లతే కేసులు నమోదు చేయబడుతాయని,గొలుసుకట్టు దుకాణాలల్లో మద్యం విక్రయించినా సేవించినా కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. నూతన సంవత్సరం సందర్బంగా ఇల్లందు నలు వైపులా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందనీ, కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ సూచించారు. మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుందనీ, నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలన రోజున పోలీస్ స్టేషన్ లో గడపకండనీ తెలిపారు. అదేవిధంగాస్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దనీ కోరారు.

# రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం.....

**-జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు.**

**-చింతకాని తహసిల్దార్ కార్యాలయం ముట్టడించిన రైతులు.....**





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** రైతులకు యూరియా సరఫరా చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనకు నిదర్శనం అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు లింగాల కమల్ రాజు అన్నారు. చింతకాని మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద యూరియా కొరతను తక్షణమే నివారించాలని రైతులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రైతులకు కొరత లేకుండా యూరియాని సప్లై చేయాలనీ అన్నారుగత 9 సంవత్సరాల కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేకుండా రైతు షాపుకి ఆటో పంపించి ఇరువులు తెచ్చుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. వానాకాలం పంటకు సరిపడ ఎరువులు ఇవ్వలేక చెప్పులు లైన్లో పెట్టిచ్చే సందర్భం తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రెండో పంట కూడా ఎరువులు సప్లై చేయలేకపోవడం కాంగ్రెస్ అసమర్ధ పాలనకు నిదర్శనం అని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా సరిపడా సరఫరా చేయలేకపోవడం కాంగ్రెస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమన్నారు గతంలో కెసిఆర్ పాలనలో రైతులు ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకున్నారని అన్నారు, ఇప్పటికైనా మేల్కొని రైతులకు సరిపడ యూరియాని సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, రైతు నాయకులు మంకెన రమేష్, మండల నాయకులు గడ్డం శ్రీను, వేముల నరసయ్య, పొనుగోటి రత్నాకర్, బండి రామారావు, వకాయల సత్యం, కొల్లి బాబు, పిన్నెల్లి శ్రీనివాస్, తిమ్మినేని పాలెం సర్పంచ్ ప్రభుదానం, కొమట్లగూడెం సర్పంచ్ పరిశుద్ధరావు, తిరుములపురం సర్పంచ్ వీరబాబు, కోపూరి నవీన్, నాదెండ్ల సురేష్, నాగిలి గొండ మాజీ సర్పంచ్ సురేష్, కొలేటి రాధ తదితర పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# కోతులను తరిమెందుకు సర్పంచ్, ఉప సర్పంచ్ మాస్టర్ ప్లాన్

## - కోతుల బెడద నుండి విముక్తి కోసం వినూత్న ఆలోచన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** నిత్యం కోతులతో విసుగు చెందుతున్న గ్రామ ప్రజలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఇటీవల ఇచ్చిన హామీ మేరకు వాటి నుండి విముక్తి కలిగించేందుకు ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ దంపతులు. పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ లచే నిజమైన చింపాంజీలను పోలిన దుస్తులను ధరించి వార్డు సభ్యులతో కలిసి మెగా ఫోన్ ద్వారా శబ్దాలు చేస్తూ ద్విచక్ర వాహనాలపై వీధుల్లో తిరుగుతూ గత రెండు రోజులుగా గ్రామంలోని కోతులను భయపెడుతున్నారు. నిజమైన చింపాంజీలు వస్తున్నాయని భయపడి కోతుల గుంపులు పరుగులు తీసున్నాయి. ఎన్నో రోజులుగా కోతుల బెడదతో గ్రామస్తులు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ చింపాంజీల వేషధారణతో ప్రజలకు ఉపశమనం లభించినట్లయింది. దీంతో బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, మల్టీపర్పస్ వర్కర్ల కృషిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదే

**- గరిడేపల్లి కిషోర్ వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**




**వైరా సూర్య ఆర్సి ః** వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం యువజన కాంగ్రెస్ వైరా నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ లి ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షులు గరిడెపల్లి కిషోర్ గారు ఐదు మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నియోజకవర్గ మండలాల కార్యవర్గ సభ్యులను సభకు పరిచయం చేస్తూ సర్వసభ్య సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని వారు పేర్కొన్నారు, ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిర గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు, హాస్టల్స్ లో విద్యార్థులకు మెస్ చార్జీల పెంపకం ఇలా అనేక విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ముందుకు సాగుతున్న వేళ ఈ పథకాలన్నీ ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ దే అని యడ్లపల్లి సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా గరిడెపల్లి కిషోర్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు. మండలాల వారీగా యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తూ పనితీరు ఆధారంగా యువజన కాంగ్రెస్లో ప్రమోషన్ తో పాటు ఖాళీగా ఉన్నటువంటి పదవులకు కొత్త ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలురుపాడు, ఏన్కూర్, వైరా మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్, నిమ్మల నాగేశ్వరరావు, బొల్లం గోపీచంద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పిడియాల వినోద్, ఏన్కూరు వైస్ ప్రెసిడెంట్ భూక్యా రవి, జూలూరుపాడు వైస్ ప్రెసిడెంట్ రాఘవ, వైరా వైస్ ప్రెసిడెంట్ జవజి సతీష్, రాచకొండ సాయి, వేముల శ్రీనాథ్, విజయ్, నిఖిల్, పాపకంట సాయి, సాయి ఆర్.సి, బెన్ని, విలియమ్స్, గోపీనాథ్, నోయల్, ఏదునూరు సాయి, ప్రశాంత్ రంజిత్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు

# జనవరి 7న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేటీఆర్ పర్యటన

**సత్తుపల్లి సూర్య (మేజర్ న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జనవరి 7న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లకు జరిగే సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. హైదరాబాద్ నుంచి నేరుగా హెలికాప్టర్ ద్వారా కొత్తగూడెం చేరుకుంటారు. ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రెండు జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, ఓడిపోయిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

# భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు



**కల్లూరు సూర్య దినపత్రిక. డిసెంబర్ 30. కాంసెన్సీ రిపోర్టర్.** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఖాన్ ఖాన్ పేట గ్రామంలో గల సీతారామచంద్రస్వామి రామాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ప్రభాకర్ చౌదరి దంపతులు వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ధారావత్ రవికుమార్ , దాసరి సంజయ్, ఆలయ అర్చకులు కొడమసింహం కృష్ణమాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు.**



**సత్తుపల్లి సూర్య దినపత్రిక. డిసెంబర్ 30. కాంసెన్సీ రిపోర్టర్.** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని తెల్లవారుజామున బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఏటా తిరుమల శ్రీవారిని వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు.

# నేర రహిత డివిజన్‌గా మార్చడమే లక్ష్యం- ఏసిపి వసుంధర

**-నెల రోజుల్లో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి**
**- సైబర్ క్రైమ్ పై విచారణ కొనసాగుతుంది**
**- ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు**
**- మహిళలు పిల్లల భద్రత పై ప్రత్యేక దృష్టి**
**- కల్లూరు డివిజన్ ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో గాంజా నిర్మూలనకు నెలరోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి గంజాను సంపూర్ణంగా నిర్మూలించనున్నట్లు ఏసిపి వసుంధర యాదవ్ తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల ఉద్దేశించి మాట్లాడుతూ కల్లూరు సబ్ డివిజన్ ను నేర రహిత డివిజన్ గా చేస్తామని అన్నారు. ప్రతి మండలంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వేరువేరు సమస్యలను గుర్తించినట్లు ఆమె తెలిపారు.

**ప్రధాన సమస్యగా గాంజా వినియోగం**

పెనుబల్లి మండలంలో ముఖ్యంగా గాంజా వినియోగం ప్రధాన సమస్యగా గుర్తించామని తెలిపారు. గంజాయి మత్తుకి బానిసలై యువత భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. ఇప్పటికే గంజాయి సరఫరా వినియోగదారులను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి సమస్య నిర్మూలనకు గంజాయి సరఫరా చేసేవారిని, గంజాయి సేవించే వారిని గుర్తించి అట్టి వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు యువతకి వారి తల్లిదండ్రులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

**మహిళలు పిల్లలపై ప్రత్యేక దృష్టి**

ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై ప్రత్యేక చిన్నపిల్లల పై ప్రత్యేక దృష్టి సారించి వారి భద్రతకై ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఏసీపీ వసుంధర తెలిపారు.

అలాగే ప్రతి మండలంలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్కడి సమస్యలను గుర్తించి ప్రత్యేక దృష్టితో కార్యాచరణ రూపొందించి కల్లూరు సబ్ డివిజన్ ని నేర రహిత డివిజన్ గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

**సైబర్ క్రైమ్ పై విచారణ కొనసాగుతుంది**

ఇటీవల సంచలనంగా మారిన సైబర్ క్రైమ్ విచారణ కొనసాగుతుందని సైబర్ నేరగాళ్లపై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. సైబర్ క్రైమ్ కేసుని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని పూర్తిస్థాయిలో లోతైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన నిందితులు ఎంతటి వారినైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం నిందితులను మీడియా ముందు హాజరు పరిచి ఈ కేసుకి సంబంధించిన వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు.

**వివెం బంజర పోలీస్ స్టేషన్ పనితీరు బేష్**

వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్ లోని తనిఖీ చేపట్టిన ఆమె రికార్డులు ఎఫ్ఐఆర్ నమోదు విధానాన్ని పరిశీలించారు. కేసులలోని లోపాలను సత్వర విచారణ వంటి వివరాలను సీఐ ముత్తి లింగం, ఎస్సై కే. వెంకటేష్ లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని నమోదైన కేసులను పరిశీలించి సూచనలు చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వివెం బంజర పోలీస్స్టేషన్లోని పనితీరుని స్థానికులను అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పలు దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనంను దర్శించుకున్నారు. మండల కేంద్రంలో రామదాసు మందిరంలో ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయాలలు భక్తులతో కిటకిటలాడారు. మండలం లోని మంగాపురతండా లో జరిగిన ఏకాదశి వేడుకలలో సర్పంచ్ ధీరావత్ ఆశోఘ్రూణి దంపతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ నాగరాజు, సోసైటీ మాజీ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ, గోబ్రియానాయక్ పాల్గొన్నారు. రాజేశ్వరపురం దేవాలయంలో జరిగిన వేడుకలలో సర్పంచ్ దండా రంగయ్య. ఉప సర్పంచ్ రాసాల నవీన్, బొనగిరి కిరణ్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగ్స్ పంపిణీ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**



ప్లాస్టిక్ మహమ్మారి నుండి భవిష్యత్ తరాలను కాపాడేందుకు ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం 23వ డివిజన్లో జవాన్ యర్రా వెంకటనారాయణ ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చిరు వ్యాపారాలు చేస్తూ ప్లాస్టిక్ బ్యాగులను వినియోగిస్తున్న వ్యాపారస్తులను ప్లాస్టిక్ బ్యాగులు వాడకం పట్ల ఏర్పడుతున్న విషపరిణామాలు, కలుగుతున్న దుష్ఫలితాలను వివరిస్తూ వారిని చైతన్య పరిచారు. కేఎంసి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులు మూడు నెలలలో భూమిలో కలిసిపోతాయని వాటి వల్ల ఎటువంటి చెడు ప్రభావం సంభవించదని తప్పనిసరిగా ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులనే వాడాలని చెప్పారు. భూమిలో కరగని ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించడం వల్ల భవిష్యత్ తరాలు ప్రశ్నార్థకంగా మారతాయని ఎట్టి పరిస్థితులలో దుష్ఫలితాలు నిస్తున్న బ్యాగులను వాడవద్దని అవగాహన కల్పించారు.

# వైరా మండలంలో కోదండ రామాలయాల్లో ఏకాదశి పర్వదినం వేడుకలు

## -భక్తులకు ఉత్తర ద్వారా దర్శన ప్రాప్తి



**వైరా సూర్య ఆర్సి ః**

వైరామండలంలో పులిగొట్టలక్ష్మి నరసింహ స్వామి గొల్లపూడి రామాలయం గొల్లిన పాడు గరికపాడు పాలడుగు తాటిపూడి గొల్లపూడి వైరా శ్రీ కోదండ రామాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం దాసాంజనేయ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు అష్టోత్తర పూజలు ఉదయం నాలుగున్నర గంటలకు విశేష పుణ్యప్రద వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేసింది వైకుంఠనాథుడు శ్రీ లక్ష్మి నారాయణ స్వామి పవళించిన రీతిగా శ్రీ శేష పాన్పుపై మరియు గరుడ వాహనం కొలువై ఉత్తర ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ప్రాప్తి చెందారు తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు అత్యంత పవిత్రమైన పర్వదినంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ఈ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహావిష్ణువు దివ్య కృపతో ఆరోగ్యం శాంతి సుఖ సమృద్ధులు ప్రసాదించాలని భక్తులు మనస్ఫూర్తిగా దర్శించుకున్నారు ఆలయ పూజారి సతీష్ కుమార్ చార్యులు విశిష్టత వివరిస్తూ మార్గశిర శుద్ధ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి హరి ఏకాదశి మోక్ష ఏకాదశి సౌఖ్య ఏకాదశి ని వ్యవహరిస్తారు. శ్రీమన్నారాయణకు





సూర్యుడి కుడి కన్ను చంద్రుడు ఎడమ కన్ను నేత్రాలు వేరైనా దృష్టి ఒకటేనని సూర్యచంద్రాదులు వేరువేరుగా గోచరవుతున్న సమగ్రంగా కాంతి ఒక్కటేనని విరాట స్వరూపుడైన విష్ణు ఎన్నో రూపాల్లో వ్యక్తం అవుతున్న భగవత్ చైతన్యం ఈశ్వర తత్వం ఒకటేనని వివరించారు అందుకే ఈ ఏకాదశిని భగవదలోకి దినోత్సవం అని మోక్ష ఏకాదశి అని పేర్కొంటారు ఈ మార్గశిర ఏకాదశి నాడే అర్జునునికి శ్రీకృష్ణుడు కురుక్షేత్రంలో విశ్వరూప సందర్శన భాగ్యాన్ని కల్పించి గీత బోధ చేశాడని తెలిపారు. అనంతరం భక్తులు దేవాలయాల్లో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా అన్ని దేవాలయాల్లో సకల ఏర్పాటు చేశారు శ్రీ కోదండ రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు

# నూతి సత్యనారాయణను కలిసిన వనమా హరిబాబు

**వైరా రూరల్ (సూర్య న్యూస్):-**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని గొల్లపూడి పులిగొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్దకు విచ్చేసిన డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణను మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన వనమా హరిబాబు మర్యాదపూర్వకంగా కలసి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులిగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాలైన పాలడుగు గొల్లపూడి గన్నవరం రాపల్లి గ్రామాల్లో గల పేదవారిని గుర్తించి దేవాలయం దగ్గర అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తే ఒక నూతన గ్రామం ఏర్పడి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతుందని, ఈ దేవాలయం చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పేదవారిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని తెలియజేశారు. డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇట్టి విషయాన్ని నాపై నాయకులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు గ్రాసం అందజేత

**వైరా సూర్య ఆర్సి ః**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని ముక్కోటి ఏకాదశి నాడు భగవాన్ శ్రీ సత్య సాయిబాబా గోశాలకు గోశాల గోవులకు గో గ్రాసం వరిగడ్డిని, 30వేల రూపాయలతో దాతలు చింత నిప్పు వెంకటయ్య గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు కొణతాలపల్లి సుబ్బారావు సుజిత్ మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వేద పండితులు ముక్కోటి ఏకాదశి నాడు వేదమంత్రోచ్ఛారణతో ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో కన్యధారి శ్రీనివాసరావు కన్యదారి హనుమాయమ్మ దంపతులు వేద పండితులు దుబ్బాకుల కుమార శర్మ రాధిక కామేశ్వరి దంపతులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం



వైరా సూర్య ఆర్సి ః- లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినం పురస్కరించుకొని జిల్లా 320 ఈ ప్రియతమ గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు మంగళ వారం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుగ్గల మాధవికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సభ్యత్వం అందించారు. నూతన సభ్యురాలు అయిన సుగ్గల మాధవి ని క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత స్పాన్సర్ గా వ్యవహరించి క్లబ్బులో కి ఆహ్వానించి లయన్స్ క్లబ్ పిన్నును అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్ను సునీత అందించారు ఈ సందర్భంగా రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజున ప్రతి క్లబ్ కూడా ఒక నూతన సభ్యుడిని చేర్పించాలని ఉద్దేశంతో ఈరోజు చేర్పించడం జరిగిందని అదేవిధంగా గవర్నర్ పిలుపుమేరకు క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలతో శ్రీ సత్య సాయి గోశాలకు గోవులకు గో గ్రాసం అందించిసేవా కార్యక్రమం నిర్వహించమని ఈ సందర్భంగా తెలిపారు మిషన్ 1.5 భాగంగా సభ్యత నమోదును రీజన్లో ఉన్న ప్రతి క్లబ్ సభ్యత్వ నమోదు పెంచాలని సూచించారు. ప్రతి క్లబ్బులో నూతన సభ్యుడిని చేర్పించిన స్పాన్సర్ కు జనవరి 14 తారీఖు ఎం జె ఎఫ్ అభినందన కార్యక్రమంలో అవార్డును సర్టిఫికెట్ అందిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ ట్రెజరర్ గద్దె నీరజ సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**– ఖమ్మం అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.చందు నాయక్**





బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా అదనపు వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలను గురించి గర్భిణీ స్త్రీలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని కాన్పులు, రికార్డుల నిర్వహణ వంటి పలు అంశాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మహిళలకు ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న సేవలు, వివిధ సర్వేల గురించి ఆశాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీలో ఖాళీగా ఉన్న సీపర్ పోస్టును భర్తీ చేయాలని అడగగా త్వరలోనే వేరే పిహెచ్సి నుండి సర్దుబాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డా. వి.ప్రవంతి, డా. కావ్య, ఐఎల్ఆర్ టెక్నికల్ మేనేజర్ రామకృష్ణ, హెచ్ఈఓ రవి, నర్సింగ్ ఆఫీసర్లు రమాదేవి, అనూష, ఫార్మసీ ఆఫీసర్ రాధా లతా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా గ్రామల వారిగా చేయాలి

**-యాప్ బుకింగ్ నిలుపుదల చేయాలి**

**-యూరియా బ్లాక్ మార్కెట్, అదనపు ఎరువులు అంటగటే పద్ధతి ని నిరోధించాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతువేదిక వద్ద నిరసన మండల వ్యవసాయ అధికారి కి వినతి**



వైరా:- సూర్య మేజర్ న్యూస్

యూరియా సరఫరా లో యాప్ బుకింగ్ నిలుపుదల చేసి గ్రామల వారిగా రైతులకు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు . మంగళవారం వైరా రైతు వేదిక లో వ్యవసాయ శాఖ టెలికాన్ఫరెన్స్ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు యూరియా సరఫరా లో ఇబ్బందులు తొలిగించాలని, రైతులకు అవసరమైన యూరియా కోరత లేకుండా సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులకు యూరియా సరఫరా లో యాప్ ఇబ్బందులు ను వివరించారు. యాప్ సామాన్య రైతులు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, ఫోన్ ఉన్న డౌన్ లోడ్ చేసుకునే పరిజ్ఞానం తక్కువ ఉండటం, సిగ్నల్స్ అందుబాటులో లేకపోవడం వలన రైతులు యాప్ ద్వారా యూరియా పొందలేకపోతున్నారని వివరించారు. గత రెండు రోజుల నుంచి యాప్ బుకింగ్ ద్వారా సరఫరా ప్రచారం కావడంతో యాప్ డౌన్లోడ్ వినియోగంలోకి రాకపోవడం యూరియా విక్రయాలకు అవకాశం ఇవ్వడంతో రైతులకు అవసరం లేని ఎరువులు యూరియా కట్టాల తో పాటు బలవంతంగా అంటగటారు అని అన్నారు. బ్లాక్ మార్కెట్ లో విక్రయం అధిక ధరలకు రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది అని అన్నారు బ్లాక్ మార్కెటును అరికట్టి అవసరం లేని మందులు రైతులకు విక్రయం చేయకుండా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వైరా మండలవ్యవసాయ శాఖ అధికారి మంజుఖాన్ మాట్లాడుతూ యూరియా సరఫరా లో రైతులు ఇబ్బందులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు కామినేని రవి, జాలాది గోపాలరావు, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి రాజేష్, వేల్పుల రాములు, కొల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు

# అక్రమంగా విధిస్తున్న పన్నుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

**-కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలి**

**– ఆందోళన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు**



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:

ఖమ్మం నగరంలో కార్పొరేషన్ సిబ్బంది సామాన్య ప్రజలపై ఆస్తి పన్ను యూఏసి పెనాల్టీలు సెల్లార్ సీల్ ఫ్లోర్ పార్కింగ్ ప్రాంతాలపై అక్రమంగా పన్నులు విధిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని డిఆర్ఎస్ కార్పొరేటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఈ మేరకు టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్ణాటక కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్ పలువురు కార్పొరేటర్లు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి అభ్యంతర పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం పార్కింగ్ అవసరాల కోసం ఉపయోగిస్తున్న సెల్లార్, స్టిల్ట్ ఫ్లోర్లపై ఆస్తి పన్ను విధించడం మున్సిపల్ చట్టాలకు విరుద్ధమన్నారు. 1-09-2013కు ముందు నిర్మించిన భవనాలపై యూఏసీ పెనాల్టీ శూన్యంగా పరిగణించాల్సి ఉండగా, ప్రైవేట్ ఏజెన్సీల సర్వే పేరుతో ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నారనీ,ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన భవనాలపై కూడా 50 శాతం యూఏసీ పెనాల్టీ విధించడం అన్యాయమని తెలిపారు. అలాగే గత ప్రభుత్వ కాలంలో GO Ms.No.58 కింద పట్టాలు పొందిన లబ్ధిదారులు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు ఇప్పటికీ ఇంటి నంబర్లు, మ్యూటేషన్, విద్యుత్ మీటర్ల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇందిరమ్మ పథకం లబ్ధిదారుల జాబితా మరియు స్థితిగతులు కార్పొరేటర్లకు అధికారికంగా అందజేయాలని కమిషనర్ ని వారు కోరారు. ప్రజలపై అనవసర ఆర్థిక భారం మోపకుండా, నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరిస్తే మున్సిపల్ ఆదాయం కూడా పెరుగుతుందని, పాలన సులభతరం అవుతుందని కార్పొరేటర్లు స్పష్టం చేశారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-ఎస్సై శ్రీకాంత్.**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్




నూతన సంవత్సర వేడుకలు కామేపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కామేపల్లి ఎస్సై పి. శ్రీకాంత్ తెలిపారు. మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి ప్రధాన రహదారులపై వేడుకలు నిషేధించబడ్డాయని ఎస్సై పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మద్యం దుకాణదారులు నిర్ణీత సమయం వరకే విక్రయాలు చేయాలన్నారు. అర్ధరాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కామేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తాయని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడతామని, డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. వైన్ షాపులు నిర్దేశిత సమయానికి మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు కొనసాగుతుందని తెలిపారు.

# ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా వినుకొండ ఎంపిక




**-పలువురు హర్షం వ్యక్తం**

**కల్లూరు సూర్య న్యూస్**

**డిసెంబర్ 30 :** ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ నుండి పోలీస్ ప్రెస్ అండ్ మీడియా విభాగంలో ఇటీవల ఖమ్మం జిల్లా కల్లూరు మండలం తాళ్లూరు వెంకటా పురం గ్రామానికి చెందిన విను కొండ శ్రీనివాస్ కు చోటు దక్కి ంది చైర్మన్ డాక్టర్ సురేష్ కుమార్ పెండెం వినుకొండ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాధ్య తలు అప్పగించారు అణిచి వేతకు వివక్షకు గురవుతున్న వారికి వారి హక్కులను తెలియజేసే విధిగా ఈ విభాగము బలోపేతం చేయబడిందని అందులో భాగంగా వినుకొండ శ్రీనివాస్ చేస్తున్న సేవలు గుర్తించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వర్తించడానికి ఈ బాధ్యతలు ఇచ్చినట్లుగా డాక్టర్ సురేష్ కుమార్ పెండెం తెలియజేశారు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియానేషనల్ హెడ్ విజిలెన్స్ అండ్ ఇన్వెస్ట్ గేటింగ్ ఆఫీసర్ రత్నతారక్ రాజన్న వినుకొండకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఏ సమస్య దృష్టికి వచ్చిన హుటాహుటిన స్పందించాలని తెలియజేశారు ఈ బాధ్యతలను దృఢ నిశ్చయంతో అప్పగించినటువంటి చైర్మన్ కు వినుకొండ కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకో వాలని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న మంగళవారం మండల ప్రజలకు సూచిం చారు. పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సామాన్య ప్రజల కు ఇబ్బందులు కలిగించే చర్యలను సహిం చబోమని స్పష్టం చేశారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా జరుపుకోవాలని సూచిం చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ దాడులు బెదిరింపులు రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రుల తమ పిల్లలను అనవసరంగా బయటకు పంపి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. విద్యార్థులు యువత నూతన సంవత్సరాన్ని ఉన్నత లక్ష్యాల నిర్దేశంతో ప్రారంభించి భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎస్ఐ పొదిలవెంకన్న సూచించారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి .పలు దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ను దర్శించుకున్నారు.మండల కేంద్రంలో రామదాసు మందిరంలో ఉత్సవం ను ఘనంగా నిర్వహించారు.శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ వేణుగోపాలస్వామి,శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయాలలు భక్తులతో కిటకిటలాడారు.మండలం లోని మంగాపురతండా లో జరిగిన ఏకాదశి వేడుకలలో సర్పంచ్ ధీరావత్ ఆశోఘ్రాణి దంపతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య సొసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ నాగరాజు, సొసైటీ మాజీ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ, గోబ్రియానాయక్ తదితరులు పాల్గొన్నారు. రాజేశ్వరపురం దేవాలయంలో జరిగిన వేడుకలలో సర్పంచ్ దండా రంగయ్య.ఉప సర్పంచ్ రాసాల నవీన్,బొనగిరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార కాంగ్రెస్ వైఫల్యాలే మన అస్త్రాలు

**-ఖమ్మం కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరాలి**
**-కార్యకర్తలే నా బలం.. ఎన్నికల్లో సత్తా చాటండి.**
**-అభివృద్ధి నినాదంతో జనంలోకి వెళ్దాం.. విజయం సాధిద్దాం.**
**-బీజేపీ జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే లక్ష్యంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఎన్నికల సమరానికి తెరలేపారు. మంగళవారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్పొరేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన నాయకుల్లో, కార్యకర్తల్లోని పోరాట పటిమను తట్టిలేపుతూ ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు. రానున్న ఎన్నికలు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కాషాయ జెండాను రెపరెపలాడించడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, కార్యకర్తలు తమ సత్తా ఏంటో చూపే సమయం ఆసన్నమైందని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. పార్టీ విజయంలో కార్యకర్తలదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. కార్యకర్తలు కేవలం పార్టీ జెండా మోసేవారు మాత్రమే కాదని, వారు పార్టీకి వెన్నెముక వంటివారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కీలక భూమిక పోషించి, వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయాన్ని కైవసం చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి నుంచే పార్టీని పటిష్టం చేసుకోవాలని, ప్రతి ఓటరును కలిసి బీజేపీ ఆవశ్యకతను వివరించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై నెల్లూరి కోటేశ్వం రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని, కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను, వారి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బీజేపీ కార్యకర్తలు ముందుండాలని సూచించారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచకాలను, అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారిని చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కార్యకర్తలకు హితబోధ చేశారు. అదే సమయంలో, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని నెల్లూరి కోటేశ్వరరావు కొనియాడారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి యజ్ఞాన్ని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అవినీతి లేని పాలన, అభివృద్ధి బాటలో పయనిస్తున్న భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశానికి, రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఖమ్మం నగరాభివృద్ధికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించి, అభివృద్ధి నినాదంతో ఎన్నికల క్షేత్రంలోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, రానున్న రోజుల్లో ఖమ్మం కార్పొరేషన్‌లో బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు మందడపు సుబ్బారావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, గంట్యాల విద్యాసాగర్, ఒక్క లంక సుబ్రహ్మణ్యం, సుదర్శన్ మిశ్రా, వీరల్లి రాజేష్ గుప్త, సరస్వతి, రజినీ రెడ్డి,అనిత, జ్వాల నరసింహారావు, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదు

**-మండల వ్యవసాయాధికారి యం.రాధ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యూరియా కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ అన్నారు. మండలం లోని వివిధ సొసైటీలలో మంగళవారం పంపిణీ చేసిన యూరియా ను పరిశీలించారు.మండల కేంద్రంలో గ్రోమోర్ వద్ద రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉన్న వారికి పంపిణీ చేయాలని నిర్వహాకులను ఆదేశించారు.ఆమె స్వయంగా రైతుల వద్ద నుంచి జీరాక్స్ లను సేకరించి వీరందరికి ఇవ్వాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మండలం మంగళవారం 9 కేంద్రాలలో 2,600 యూరియా కట్టలను పంపిణీ చేసినట్లు తెలిపారు.మండలం లోని రైతాంగం కు యూరియా కోరత లేకుండా ఉండేందుకు మరో 250 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు.రైతులు ఆందోళన చెందకుండా వరస కర్నూలు తీసుకోవాలని సూచించారు.యాప్ సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోవడంతో రైతులకు ఇబ్బందులు లేకుండా పాత పద్ధతిలో పంపిణీ చేసే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.బుధవారం నెలకొండపల్లి సొసైటీలో 400 యూరియా బస్తాలు రైతులు అందించినట్లు తెలిపారు.పంపిణీ వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరట్లగూడెంలో సర్పంచ్‌గా గెలిసి... మొక్కులు చెల్లింపులు...



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సర్పంచ్ గెలిస్తే...మొక్కులు చెల్లించుకుంటామని స్థానిక కాంగ్రెస్ నాయకులు మొక్కుకున్నారు.విజయం సాధించటంతో మంగళవారం ఆ మొక్కులు చెల్లించుకున్నారు. మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి త్రివేణి సర్పంచ్‌గా గెలిపిస్తే తాము 101 కొబ్బరికాయలు కొడతామని స్థానిక నాయకులు బచ్చలకూరి నాగరాజు స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో మొక్కుకున్నారు.ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు అనుకున్నట్లుగా మొక్కులు చెల్లించారు.స్వామి వారికి అభిషేకాలు చేశారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి,కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి,సబ్బుయ్య,బాజా శ్రీనివాసరావు,షేక్ మైబు, సైదా,నజీర్,లాలు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి తహాసిల్దార్, జిపిఓలపై సస్పెన్షన్ వేటు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండల తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, చింతగూడెం జిపిఓ బి. రవి లపై సస్పెన్షన్ వేడుపడింది. మండలం చింతగూడెం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 71/4 లోని 1.20 కుంటలు ప్రభుత్వ సీలింగ్ భూమిని జిపిఓ రవి ఇచ్చిన నివేదికను పరిశీలించకుండా ఇతరులకు డిజిటల్ సైన్ ని జిఎస్ చేసి పై అధికారులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వ భూమిని ఇతరులకు దారదత్తం చేసి నిర్లక్ష్యం చేశారని అట్టి విషయంపై విచారణ చేసిన అధికారులు జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపించారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, జిపిఓ బి రవి లను ఆరు నెలలు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆరు నెలలు అనుమతి లేకుండా జిల్లాను వదిలి వెళ్ళవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# రైతులకు న్యాయమైన రుణ పరిమితులు నిర్ణయించడమే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-రైతులకు మరింత మేలు చేసే వైవిధ్యమైన పంటలను ప్రోత్సహిస్తూ రుణ విధానాలు**
**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంటల వారీగా రుణ పరిమితుల ఖరారు**
**-ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నందు 2026-27 సంవత్సరానికి వ్యవసాయ రుణాల స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వ్యవసాయ ఖర్చులు ఏటేటా పెరుగుతున్న క్రమంలో రైతులకు వాస్తవికంగా, న్యాయంగా రుణ పరిమితులు నిర్ణయించాల్సిన అవసరం ఉందని, రైతులకు సహకార బ్యాంకులే ఆర్థికంగా ప్రధాన ఆధారంగా నిలవాలని డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో 2026%-%27 సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయాలపై డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్, జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంటల సాగు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట సవరణలు చేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది.ముందుగా డిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత బ్యాంకు సందర్శించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బ్యాంకు కార్యకలాపాలను పరిశీలించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,ఎరువులు, విత్తనాలు, సాగునీరు, కూలీల ఖర్చులు, యంత్రాల అద్దె వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని భూమి స్థాయిలో రైతులకు మేలు చేసే విధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఉండాలని అన్నారు.రైతు వ్యవసాయంలో లాభసాటిగా ప్రోత్సహించేందుకు అవసరమైన ఆర్థిక భరోసా కు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిజమైన ఖర్చులకు అనుగుణంగా ఉండాలన్నారు.సహకార బ్యాంకులు రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవశ్యకత ఉందని స్పష్టం చేశారు.వరి, జొన్న, మక్క, రాగి, సజ్జలు, గోధుమలు, మైనర్ మిల్లెట్స్, రెడ్‌గ్రామ్ , మినుములు, పెసర్లు, వేరుశనగ, పత్తి, నువ్వులు, చెరుకు, పలు రకాల పూలు, కూరగాయలు, పైకప్పు తోటలు, వివిధ రకాల పండ్లు, సాగు తోటలు, తదితర పంటలకు ప్రాంతాల సాగు పరిస్థితులు, పాడి పశువులు, ఆవులు, గొర్రెలు, మేకలు పెంపకంపై ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల అనుగుణంగా ప్రతిపాదిత రుణ పరిమితులపై విస్తృతంగా చర్చ జరిగింది. అవసరమైన చోట సవరణలు చేసి తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.రైతు వ్యవసాయం





చేసేందుకు ధైర్యంగా ముందుకు వచ్చేందుకు, దానికి అవసరమైన ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత సహకార బ్యాంకులది అన్నారు . రైతు నష్టపోకుండా ప్రతి రూపాయి రుణం రైతు పంటకు, రైతు అభివృద్ధికి గుర్తింపుగా మారాలని, పారదర్శకంగా, సమయానికి రుణాలు అందించడం ద్వారా రైతుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూర్చేలా తుది నిర్ణయాలు తీసుకుని ప్రతిపాదనలు పంపనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో డి. సి సి బ్యాంక్ సీఈఓ వెంకట అదిత్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం ప్రగతికి.. పొంగులేటి 'శంకు'రవం

**-రాష్ట్రానికే ఈ మున్సిపాలిటీని మేలుబంతిగా తీర్చిదిద్దుతాం**
**- రూ. 61 లక్షల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారం**
**- 56 మందికి డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఏదులాపురం : ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని హంగులతో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన (రోల్ మోడల్) పట్టణంగా తీర్చిదిదు ్దతామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఏదులాపురంలో పర్యటించి సుమారు రూ. 61 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు.

**- మౌలిక వసతులే లక్ష్యం**

మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలు, సాయి గణేష్ నగర్ ఎన్ఎస్‌పీ కాల్వపై రూ. 15.70 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రతి వీధినీ సీమెంటు రోడ్డుగా మారుస్తామని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

**- అర్హులైన పేదలకు 'ఇందిరమ్మ' గూడు**

ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. "ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ప్రతి సోమవారం లబ్ధిదారులు కట్టుకున్న ఇంటి దశను బట్టి నేరుగా నిధులు జమ చేస్తున్నాం" అని వివరించారు. రైతులకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి హామీలను అమలు చేశామని గుర్తుచేశారు. అనంతరం పోలేపల్లి డబుల్ బెడ్ రూంల లబ్ధిదారులు 56 మందికి మంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.









# జిల్లాలో 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు లభ్యం.....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం**
**-యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 14 వేల 388 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 10 వేల 88 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 4300 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరతలు లేవని తెలిపారు. మన జిల్లాలో ఇప్పటివరకు రైతులకు 18 వేల 982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర మాత్రమే యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కటౌట్లు చూసి టికెట్లు ఇవ్వం.. గెలిచే 'గుర్రాల'కే బి-ఫామ్ : మంత్రి పొంగులేటి

**- రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ నేతలతో సన్నాహక సమావేశం**
**- 32 వార్డుల్లోనూ కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కదలాలి,- అభివృద్ధి మన బ్రాండ్.. ప్రచారమే మన ఆయుధం**
**- వార్డుల వారీగా సమస్యల గుర్తింపు.. నిధుల మంజూరుకు మంత్రి హామీ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాబోయే మున్సిపల్ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమయ్యాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశం మంగళవారం రాత్రి ఖమ్మంలోని ఎస్.ఆర్. కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**- ప్రజల్లో ఉండేవారికే ప్రాధాన్యం**

మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై మంత్రి కీలక ప్రకటన చేశారు. "కటౌట్లు పెట్టినంత మాత్రాన టికెట్లు రావు. ఎవరు ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడుతారో, ఎవరికి క్షేత్రస్థాయిలో ప్రజల ఆశీస్సులు ఉంటాయో వారికే బి-ఫాం అందుతుంది. గెలుపు గుర్రాలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. నా సొంత రక్తసంబంధీకులైనా సరే.. ప్రజల మద్దతు ఉంటేనే టికెట్ వస్తుంది" అని స్పష్టం చేశారు. ఏదులాపురంలోని 32 వార్డుల్లోనూ విజయం సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.

**- అభివృద్ధిని ఇంటింటికీ చేరవేయండి**

ప్రభుత్వం గడిచిన రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని మంత్రి సూచించారు. "ఏదులాపురం పరిధిలో ఒక్క ఉపాధి హామీ పథకంతోనే రూ. 100 కోట్ల నిధులు తెచ్చాం. ఈ అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా, వ్యక్తిగత ప్రచారం ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. చేసిన పనిని చెప్పుకో వడంలో మనం వెనకబడకూడదు" అని పేర్కొన్నారు.

**- వార్డుల వారిగా ప్రణాళిక**

ప్రతి వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను (రోడ్ గ్యాప్‌లు, డ్రైనేజీలు, పైప్‌లైన్లు) గుర్తించి వెంటనే అధికారులకు జాబితా ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపే ఆ పనులన్నీ పూర్తి చేసేలా నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. "ఇళ్ల స్థలాల విషయంలో పేదలకు అన్యాయం జరగకుండా నాయకులు పర్యవేక్షించాలి. ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యత నాది" అని హామీ ఇచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బేబీ స్వర్ణకుమారి, దొబ్బల సౌజన్య, హరినాథ బాబు తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన 12 రోజుల ఏ.ఐ. శిక్షణా తరగతులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇన్ ఫోసిస్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన 12 రోజుల ఎంప్లాయిమెంట్ లింక్డ్ స్కిల్లింగ్ ప్రోగ్రాం మంగళవారంతో ముగిసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఎం.బి.ఎ. ఎం.సి.ఎ. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఐ లైఫ్ అండ్ ఎంప్లాయబిలిటీ స్కిల్స్ శిక్షణను అందించామని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించినట్లు తెలిపారు.తమ కళాశాలలోని పి.జి. కోర్సులైన ఎం.బి.ఏ., ఎం.సి.ఏ., ఎం.టెక్ లను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షిస్తామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్.) లో భాగంగా ఇన్ఫోసిస్, మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తమ కళాశాలను ఎంపిక చేసి తమ విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీలపై ఉచితంగా శిక్షణను అందించటం తమకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్ ఫౌండేషన్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు, తద్వారా రానున్న రోజులలో శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్ మెంట్లకు సహకరిస్తారని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. 12 రోజుల ఈ శిక్షణా తరగతులతో విద్యార్థులు ఎ.ఐ. ప్రాంప్ట్ ఇంజనీరింగ్, చాట్ బాట్, రెజ్యూమ్ బిల్డింగ్. ఎ.ఐ. టూల్స్ వంటి వివిధ విభాగాలలో ప్రాక్టికల్ గా శిక్షణను పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాఎఎ జి.రాజ్ కుమార్ తెలిపారు. శిక్షణను ప్రతిరోజు క్విజ్, వ్యక్తిగత ప్రొఫైల్ తయారీ వంటి అంశాలు పొందుపరచడంతో విద్యార్థులు ఆసక్తి చూపించారని తెలిపారు. తమ విద్యార్థులకు శిక్షణను అందించిన మ్యాజిక్ బస్ ఫౌండేషన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ రమేష్, సీనియర్ టెక్నికల్ ట్రైనర్ ప్రవీణ్ యాదవ్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా..ఎ.వి.వి, శివ ప్రసాద్, ఎం. బీ. ఏ., ఏం. సి. ఏ విభాగ అధిపతులు డా. పి. రామకృష్ణ, యస్. నాగమణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా.జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## -అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోనిపండితాపురం గ్రామంలో 30 మంది మహిళలకు ఏం.ఎస్.ఏం.ఈ, సహకారంతో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ.ఎస్.డి.పి మగ్గం వర్క్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏం.ఎస్.ఏం.ఈ, డి.ఎఫ్.ఓ, హైదారాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్ మరియు యూనియన్ బ్యాంక్, ఏంఎస్.ఏం.ఈ, లోన్ పాయింట్, రీజనల్ మేనేజర్ రమణ హాజరయ్యారు. అనంతరం నవీన్ కుమార్ మాట్లాడుతూ ఏం.ఎస్.ఏం.ఈ, సహకారంతో ఈ.ఎస్.డి.పి, మగ్గం వర్క్ పైన ఇచ్చే శిక్షణను 30 మంది మహిళలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ శిక్షణ కార్యక్రమం 45 రోజుల పాటు ఉంటుంది. ఈ 45 రోజుల శిక్షణ కాలంలో ప్రతి ఒక్క సభ్యురాలు శ్రద్ధగా శిక్షణ పొందాలి. అనుభవజ్ఞులైన శిక్షకులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టము. శిక్షణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరు మగ్గం వర్క్ పైన వ్యాపారం మొదలు పెట్టి ఆదర్థికంగా ఎదగాలి. అందుకుగాను సంబంధిత బ్యాంకుల ద్వారా కూడా ఋణ సహాయం పొందే అవకాశం కూడా ఉంది. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి అనేది నా అభిప్రాయం, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మ గౌరవంతో జీవించాలి, మిగతా మహిళలకు ఆదర్శంగా నిలవాలి, మహిళలు మహిళా సాధికారత సాధించి గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నాను అని ఆయన అన్నారు. అనంతరం బ్యాంక్ అధికారి రమణ మాట్లాడుతూ నలభై ఐదు రోజుల పాటు ఇచ్చే ఈ మగ్గం వర్క్ శిక్షణ ను సంపూర్ణంగా శ్రద్ధతో స్వీకరించి అందరూ ప్రయోజకులు కావాలని కోరుకుంటున్నాను. శిక్షణ అనంతరం అర్హులైన వారికి తమ తమ సిబిల్ స్కోర్ బట్టి ఋణ సదుపాయం కల్పిస్తామని. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కళ్లేపు శోభారాణి, కో' ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, గ్రామ ఉప సర్పంచ్ మల్లికార్జున రావు, గ్రామ పెద్దలు గుత్తా వెంకటేశ్వర్లు, స్థానిక ఎన్.జి.ఓ. ప్రముకులు కిషోర్, ట్రైనర్స్ పూజిత, కవిత యువజన నాయకులు భుక్య శ్రీను నాయక్, మహిళా సంఘం ప్రతినిధులు శాంతి, నాగమణి, శ్రావణి మరియు శిక్షణ పొందు మహిళలు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# కార్మికులకు కష్టాలు... సంపన్నులకు బోజ్యం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**




సిఐటియు అఖిలభారత 18వ మహాసభలోడిసెంబర్, 31 నుండి జనవరి 4వ తారీఖు వరకు విశాఖపట్నంలో జరుగుతున్న తరుణంలో ఆ మహాసభలు విజయవంతం కావాలని ఖమ్మం జిల్లా కోశాధికారి విఠల్ రావు అన్నారు. పెనుబల్లి మండలం వి.ఎం.బంజర్ లో సిఐటియు పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ అధ్యక్షులు మిద్దె స్వామి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వలన కార్మిక వర్గంపై అనేక భారాలు పడుతున్నాయని అన్నారు. పెట్టుబడుదారులకు, సంపన్నులకు మాత్రమే ఈ పాలకులు విధానాలు ఉపయోగపడుతున్నాయని, కార్మికుల కష్టాలు ఎదుర్కొంటున్నారని, కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అనేక కార్మిక చట్టాలను రూపకల్పన చేయటానికి పోరాటాలను రూపుదిద్దుకోవటానికి మహాసభలో విశాఖపట్నం ఒక వేదిక అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గాయం. తిరపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, సిఐటియు మండల నాయకులు చీపి.వెంకటేశ్వరరావు, గుడిమెట్ల బాబు, వి.రవీంద్ర, హమాలి యూనియన్ బాధ్యులు మల్లెల వెంకటేశ్వరరావు, భుక్య రాములు, నాగయ్య, ప్రసాదు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్ ప్రజలకు ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ వారి సూచనలు....



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలు వారి కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము.యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి.నూతన సంవత్సర వేడుకలు కారణం గా ఖమ్మం నగరం నలు మూలల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి.స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు.మీరు షాపింగ్ కి లేదా ఏదైనా ఈవెంట్ కి వెళ్ళినప్పుడు పోలీస్ వారి సూచనలు పాటిస్తూ, ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోగలరు.బెల్లం సత్యనారాయణసీఐ ఖమ్మం ట్రాఫిక్.

# వియం.బంజారా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కల్లూరు ఏసీపీ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వియం.బంజారా పోలీస్ స్టేషన్‌ను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు,. CCTNS అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. చుడికైనా పోలీసులు దృష్టి పెట్టాలని రౌడీషీటర్లు, హిస్టరీ దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

# స్ఫూర్తి పౌడేషన్స్‌కి నోట్ బుక్స్ వితరణ

## జెస్సికా పుట్టినరోజు సందర్భంగా



**కల్లూరు డిసెంబర్30(సూర్య న్యూస్)**
కల్లూరు స్థానిక శాంతినగర్ కు చెందిన ఖమ్మంపాటి జెస్సిక జన్మదినం సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు నోటుబుక్స్ సేకరణ ఒక పలక..ఒక బలపం..ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి విద్యార్థులకు అందించమని 30 నోటుబుక్స్,స్ఫూర్తి ఫౌండేషన్ ఆఫీస్ నందు ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావుకి అందించారు. చిన్నారి జెస్సిక కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ,ప్రకాష్ దాతృత్వానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వుయ్యూరి శ్రీవ్యాల్ వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు తరితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టీజీ సెట్ -2026 ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదలైనదనీ, అర్హత కలిగిన విద్యార్థులు అప్లికేషన్ పెట్టుకోవాలని స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి గిరిజన గురుకుల పాఠశాలల్లో 5వ,6నుండి 9వ తరగతి వరకు (బ్యాక్ లాగ్) ప్రవేశాల కోసం ఈ పరీక్ష నిర్వహించబడుతుందనీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లోఈ ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య వసతి మరియు భోజన సదుపాయాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంక్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యా వాతావరణం పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించబడతాయని, అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరించబడతాయని, వెబ్సైట్ లో దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు.

# పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేనిని పరామర్శించిన కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పెద్దమ్మతల్లి దేవాలయం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై, ఖమ్మంలో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి పాల్వంచ మండలం పరిధిలోని సోములగూడెం వచ్చిన సందర్భంగా మంగళవారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, కోండం వెంకన్న గౌడ్, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు , చింతా నాగరాజు, మాలోత్ కోటినాయక్, డిష్ నాగేశ్వరరావు, భావ్ సింగ్, కూరాకుల వెంకన్న, సోములగూడెం ఉప సర్పంచ్ ఎలికా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భజన మందిరంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీరామాలయ భజన మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి గుడిలో ఉత్తర ద్వారా వైకుంఠ దర్శనం ఏర్పాట్లు అతి వైభవంగా జరిగినవి. గుడిలోని ప్రధాన అర్చకులు వంశీ మురళి ఆచార్యులు వచ్చిన భక్తులందరికీ స్వామి వారి విశిష్టత గురించి తెలియపరిచి అష్టోత్తర శతనామావళి పూజలు జరిపించారు. భక్తులు అశేషంగా తరలివచ్చారు, గుడి కమిటీ వారు వచ్చిన భక్తులకి ఏ లోటు లేకుండా తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ముక్కోటి ఉత్సవాలకు మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ రాజ్యలక్ష్మి దంపతులు, తిరుప్పావై కమిటీ సభ్యులు రామభక్తులు అందరూ కూడా స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ పర్యవేక్షణ ఏర్పాట్లు అన్నీ కూడా రామాలయంలో ఈవో రజినికుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది కాశీ ,శివ, నరసమ్మ పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

### శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కాపు సీతాలక్ష్మి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పాల్వంచ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అత్యంత వైభవంగా జరిగిన ఈ పూజా కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# టేకు, నారవేప దుంగలను ఎఫ్బిఓ తరలించడం తప్పుకాదు కానీ




### దుంగలకు నెంబర్ వేసి,రికార్డుల్లో నమోదు చేయకపోవడం తప్పు

### ఎఫ్డిఓ కోటేశ్వరరావు

### విధి నిర్వహణలో ఎఫ్బిఓ నరసింహారావు నిర్లక్ష్యం

### ఎఫ్ఆర్ఓ కు సమాచారం ఇవ్వడంలో విఫలం పై

### ఘటనపై విచారణ చేపట్టిన కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి యు కోటేశ్వరరావు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల ఫారెస్ట్ రేంజ్ పరిధి జూలూరు పాడు నర్సరీలోని టేకు,నారవేప దుంగలను ఎఫ్బిఓ భూక్య నరసింహారావు తన ఇంటికి తరలించిన ఘటనపై కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి యు కోటేశ్వరరావు విచారణ చేపట్టారు. 28వ తేదీ రాత్రి ఫారెస్ట్ సిబ్బంది నరసింహారావు ఇంటి వద్ద స్వాధీనం చేసుకున్న కలపను మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయానికి తరలించగా.. మంగళ వారం టేకు,నారవేప దుంగలను పరిశీలిం చిన అనంతరం కోటేశ్వరరావు విలేకరు లకు వివరాలను వెల్లడించారు. గత 28 ఆదివారం ఎఫ్బిఓ నరసింహారావు టేకు, నారవేప తరలిం చాడన్న సమాచారం తనకు రావడంతో జూలూరుపాడు ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు కు సమాచారం అందించానని పేర్కొన్నారు. ఎఫ్ ఆర్ఓ తన సిబ్బంది ద్వారా నరసింహారావు ఇంట్లో తనిఖీ నిర్వహించి కలపను స్వాధీనం చేసుకుని జూలూరు పాడు ఫారెస్ట్ కార్యాలయానికి తరలించడం జరిగింద న్నారు. స్వాధీనం చేసుకున్న కలపను పరిశీలించడం జరిగిందని తెలిపారు. తమ విచారణలో జూలూరుపాడు నర్సరీలో ఎండిపోయిన టేకు వృక్షం పడిపోయిందని, పడిన టేకు వృక్షాన్ని నర్సరీలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్బిఓ దుంగలుగా కట్ చేయించాడని,టేకు దుంగలతో పాటు నర్సరీలో నిలువ చేసిన నారవేప దుంగలను తన ఇంటికి తరలించాడని పేర్కొన్నారు. ఎఫ్బిఓ నరసింహారావు అలా తరలించడం నేరంగా పరిగణించబడదని తెలిపారు. కానీ... ఎఫ్బిఓ తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించాడని, టేకు దుంగల కు నెంబర్ కేటాయించక పోవడం, టేకు కలప వివరాలను రికార్డుల్లో నమోదు చేయకపోవడం,స్థానిక ఎఫ్ఆర్వో కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కలపను తరలించడం వంటి కనీస అటవీ శాఖ పరిధిలోని నియమాలను పాటించ కుండా వ్యవహరించాడని తమ విచారణలో తేలిం దని వెల్లడించారు. ఎఫ్బిఓ తరలించిన కలప విలువ సుమారు రూ. 28,500 వరకు ఉంటుందని ఎఫ్డిఓ తెలిపారు. ఉన్నత అధికా రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎఫ్బిఓ కలపను తరలించడం పై సమగ్ర విచారణ జరిపి నివేదికను సిద్ధం చేస్తామని ఎఫ్డిఓ కోటేశ్వరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి జి ప్రసాదరావు,ఫారెస్ట్ సెక్షన్ అధికారి నాసర్ ఖీ,ఎఫ్బిఓ లు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు పలు రాజకీయ పార్టీల సహకారం తో 30వేలు అందజేత



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈసం దూలయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మరణించారు. వారి దశదిన కర్మలకు ఆళ్లపల్లి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో రూ 30వేలు వారి కుమారుడు ఈసం సాంబశివరావు కు కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, ఉప సర్పంచ్ సయ్యద్ హరీఫ్, కోఫరేట్ చైర్మన్ గొగ్గెల రామయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆఫీజ్, ఆదాం,చింటూ, ప్రముఖ వ్యాపారస్తులు నరేడ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామ పంచాయతీ కార్యాలయ అదనపు గదుల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గం ఎన్నికైన తర్వాత చేపట్టిన మొదటి అధికారిక కార్యక్రమం ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం పాతది కావడంతో పాటు, రికార్డులు భద్రపరుచుకోవడానికి తగినన్ని స్టోర్ రూమ్‌లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ అదనపు గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. అభివృద్ధి పనుల ప్రారంభం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు, వివిధ వార్డుల సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ ఏర్పాటు చేయండి





### సర్పంచ్‌కు వినతి పత్రం అందజేత

**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కంపగూడెం గ్రామం లోని యుపిఎస్ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలకు ప్రహరీ గోడ నిర్మాణం గేట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన వివేకానంద బాలసభ సభ్యులు చౌటిగూడెం సర్పంచి తానం పద్మకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆమె కంపగూడెం అంగన్వాడీ కేంద్ర ప్రహరీ గోడ మంజూరు కృషి చేస్తానని యుపిఎస్ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాల ఆవరణలోని బోరు కు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, నాయకులు గడ్డం బాబురావు, తానం భాస్కర్, తానం చెంచయ్య, గుడ్ షెఫర్డ్ సంస్థ సభ్యులు సాగర్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల,జగన్నాథపురం ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని 1970 డిసెంబర్ 30న కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం పట్టణంలో స్వసంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిన నుండి దేశంలో అనేక విద్యారంగ సమస్యలు పరిష్కారానికి బాటలు వేసిందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగొచ్చి విద్యారంగ సమస్యలు పరిష్కారానికి బాటలు వేసిన చరిత్ర ఎస్ఎఫ్ఐ దని అన్నారు. ఏబీవీపీ ఇతర విద్యార్థి సంఘాల దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందని అన్నారు. విద్యార్థుల సమస్యల లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరసిర పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యాయని అన్నారు. ప్రైవేట్ విద్యా రంగ సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ విద్యా రంగ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యారంగ సంస్థలను వెనక్కి నేడుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు అధికంగా నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగా సంస్థలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నేటికీ కీలకమైన శాఖ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చందు, నాగచైతన్య, సాంబ, సంజయ్, అభి, కావ్య, లావణ్య, ప్రియ, శివ, సందీప్, దీక్షిత్, యోదా, లక్ష్మణ్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం





**జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటవ పోటీల నిర్వహణ**

**విజేతలకు ప్రశంస పత్రాల అందించిన డీఈవో నాగలక్ష్మి**

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆనంద్ ఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా స్థాయి గణిత ప్రతిభ పాటలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి హాజరయ్యారు. ఈ పోటీల్లో విజేతులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డీఈవో నాగలక్ష్మి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశలో మనల్ని మనం తక్కువ అంచనా వేసుకోవద్దని, కష్టపడి సాధిస్తే దేన్నైనా సాధించగలమన్నారు. అలాగే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగినప్పుడు తప్పనిసరిగా అనుకున్నది జీవితంలో సాధించగలుగుతామని విద్యార్థులకు తెలియజేశారు.ఆంగ్ల మీడియంలో మొదటి బహుమతి డి. అభిరామ్ జి హెచ్ ఎస్ చుంచుపల్లి రెండవ బహుమతి సిహెచ్. రేణుకా లక్ష్మి జడ్పీహెచ్ఎస్ (జి) పాల్వంచ అదేవిధంగా మూడో బహుమతి కె.పూజిత జడ్పీహెచ్ఎస్ పాలకొల్లు గెలుపొందారు. తెలుగు మీడియంలో మొదటి బహుమతి కి. వర్షిత జడ్పీహెచ్ఎస్ పట్వారి గూడెం, దమ్మపేట మండలం రెండవ బహుమతి జి. దివ్యశ్రీ జడ్పీహెచ్ఎస్ ఇల్లెందు, ఇల్లెందు మండలం మూడో బహుమతి బి.మున్నా జడ్.పి.హెచ్.ఎస్ పినపాక పట్టి నగర్ విజేతలుగా నిలిచారు. ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి డిసెంబర్ 31 వరకు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.అదేవిధంగా ఇటీవల స్కూల్ అసిస్టెంట్ గణితం నుంచి గ గ్రేడ్ 2 హెచ్ఎం గా పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించనైనది. ఇటీవల 2025 స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు పొందిన సత్య శ్రీదేవి స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ వారు సన్మానాలకు బహుమతు లను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గణిత ఫారం అధ్యక్షులు ఎన్ పవన్ కుమార్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఫల్గుణ కోశాధికారి లింగయ్య, రాష్ట్ర బాధ్యులు చిట్టి మధు, గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్, అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో క్రీడా స్ఫూర్తితో విజయం సాధించాలి



**సింగరేణి సంస్థ పేరును ప్రథమ స్థానంలో నిలపాలి**

**ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి లోని కార్మికులు క్రీడారంగంలో పాల్గొంటూ క్రీడా స్ఫూర్తితో విజయం సాధించి కూల్ ఇండియా స్థాయిలోనే సింగరేణి సంస్థ పేరు ప్రఖ్యాతలను పెంచే విధంగా కృషి చేయాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ పేర్కొన్నారు.మంగళవారం శ్రీరాంపూర్ లో జరుగుతున్న కంపెనీ లెవెల్ అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటున్న కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ క్రీడాకారులకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్‌లో కంపెనీ లెవెల్ స్థాయి నుండి కోల్ ఇండియా లెవెల్ వరకు సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలన్నారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ క్రీడాకారులు మంచి క్రీడ స్ఫూర్తి తో విజయం సాధించి సింగరేణి సంస్థ పేరును ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగా విజయాలు సాధించాలని తెలిపారు. అందరు క్రీడాకారిణి,క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిఎంపిఎఫ్ పెన్షనర్లు, రెన్యూవల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

**జిఎం పర్సనల్ కిరణ్ కుమార్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో పని చేసి పదవీవిరమణ పొంది పెన్షన్ పొందే సిపిఆర్ఎంఎస్ స్కీమ్ ద్వారా హెల్త్ కార్డ్ పొందిన ఉద్యోగులకు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు రెన్యువల్ కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సి ఎస్ ఆర్ జి వి కిరణ్ కుమార్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి గాను సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుటకు సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డ్ రెన్యువల్ కొరకు ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని సూచించారు. కానీ ఇప్పటివరకు చాలా మంది మాజీ ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించలేదని వివరించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డుల మొత్తం 43,358 కార్డుదారులకు 81,595 లబ్దిదారులకు( ఉద్యోగి మరియు వారి భాగస్వామి) గాను ఇప్పటి వరకు 66,902మంది మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినదని, మిగిలిన 14,693 లబ్ది దారులు నిరాటంకమైన పెన్షన్, వైద్య సేవలు పొందటానికి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని వివరించారు. సిఎంపిఎఫ్ పెన్షన్ కొరకు సింగరేణి వ్యాప్తముగా మొత్తం 88,100 పెన్షన్ దారులకు గాను ఇప్పటి వరకు 72,212 మంది పెన్షన్ దారులు మాత్రమే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించటం జరిగినది అని, ఇంకా 15,888( గోదావరిఖని రీజియన్: 9,800, కొత్తగూడెం రీజియన్ : 6,088) మంది పెన్షన్ దారులు పెన్షన్ పొందుటకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని తెలిపారు. ఇప్పటివరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్‌లోని జీవనప్రమానం ఫర్ లైఫ్ సర్టిఫికెట్, ఆధార్ పేస్ రెడ్ ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా లేదా స్వయంగా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలని లేదా దగ్గరలోని మీసేవా కేంద్రం వద్దనైనా సమర్పించి నిరాటంకమైన పెన్షన్, వైద్య సేవలు పొందవలసినదిగా ఆయన కోరారు.

# సింగరేణి మనుగడకు నూతన బొగ్గు బ్లాకుల సాధనే శరణ్యం

**కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**రూ 30 లక్షలు వడ్డీలేని రుణాల అందించాలి**

**మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుంది ఎందుకు**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజకుమార్**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణికి నూతన బొగ్గు బ్లాక్లు తీసుకొచ్చి సంస్థ మనుగడను కాపాడాలని ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలనీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరుము రాజకుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మంగళవారం పిసికే–5 ఇంక్లైన్‌లో పిట్ కార్యదర్శి హుమాయూన్ అధ్యక్షన జరిగిన గేట్ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.సంస్థకు నూతన బొగ్గు బ్లాకులు తీసుకొచ్చి సింగరేణి మనుగడను కాపాడాలని అన్నారు.కార్మికులకు సొంత ఇంటి పథకం అమలుచేసి ప్రతి కార్మికుడికి రూ 30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు.అదేవిధంగా సంస్థ ప్రవేట్ పరం కాకుండా కాపాడుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమ్మెకు సైతం వెనకాడబోమని స్పష్టం చేశారు. క్వాలిటీ బొగ్గు వచ్చే పీకే ఓసీ డీప్సైడ్ బ్లాక్‌ను వేలంలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కరించాలని,సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై నిన్న జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ఎఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కార్మికుల సమస్యల పరిష్కారానికై మాట్లాడారని రాజ్‌కుమార్ వివరించారు.సింగరేణి స్థితిగతులు, కార్మికుల సమస్యలపై ఎప్పుడూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, నాయకులు ఎస్ నాగేశ్వరరావు, కమల్, సాయి పవన్, భుక్య రమేష్, రామచందర్, క్రాంతి, రమణ, ఆకుల శ్రీనివాస్, సుమన్, మదనయ్య, ఇరప కృష్ణ, ధర్మ,శేషయ్య, దేవసింగ్,తాతిదారులు పాల్గొన్నారు.

# పారిషియన్ వ్యానిశర్ నవల ఆవిష్కరణ





















### 13 ఏళ్ల అవ్యక్త గెల్ల కాలగమన నవల

### వ్యాపారుల విద్యావేత్తల అభినందనలతో సాహిత్య ఆధ్యాత్మిక కళలతో అలరాడిన

### తాటిపల్లి ప్రాంగణం తెలుగు ఇంగ్లీషు భాషలో నవల ఆవిష్కరణ

### లక్ష్మీ సరస్వతి కటాక్షాన్ని సొంతం చేసుకున్నతాటిపల్లి వారి మనవరాలు

### ప్రశంసించిన విద్యావేత్తలు,రచయితలు వ్యాపారులు

### పాటలు తెలుగు అనువాదానికి సత్కారం

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రముఖ వ్యాపారవేత్త వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు , 13 ఏళ్ల అమెరికా మనవరాలు పార్షియన్ వానిషర్ నవలను అతి చిన్న వయసులో గత నేటి కాల గమన తీరుతెన్నులను కళ్లకు కట్టినట్టుగా రచన చేసి రూపుదిద్దిన సందర్భంగా జరిగిన పుస్తకావిష్కరణ సమావేశం కొత్తగూడెం తాటిపల్లి ప్రాంగణంలో మంగళవారం జరిగింది .తాటి పల్లి కుటుంబ మనవరాలు ప్రవాస భారతీయ సంతతికి చెందిన కుమారి అవ్యాక్త రచించిన ఇంగ్లీషు తెలుగు నవలను, ముఖ్య అతిథులు ఇండియన్ వైశ్య ఫెడరేషన్ జాతీయఅధ్యక్షులు ఉప్పల శ్రీనివాస గుప్తా, విద్యాసంస్థల విద్యా సంస్కర్త, వ్యాపార వేత్త, దోసపాటి వెంకటేశ్వరరావు ,ఆత్మీయ అతిథులుగా లైన్స్ క్లబ్ ప్రము ఖ్, కోనేరు పూర్ణచంద్రరావు,ఏరియా మేనేజర్ రాజేంద్రబాబు, ప్రముఖరాజకీయ,సంఘసంస్కర్త సాబీర్ పాషా తెలుగు ఇంగ్లీష్ లో ఉన్నటువంటి నవలలను ఆవిష్కరించారు. పారిషియన్ అదృశ్యాలు- పారిషియన్ మాయావి ,నాటి నేటి తరం తీరుతన్నులతో పొందుపరచబడిన అధ్యాయాలు నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయంగా ఉన్నాయి.ప్రముఖ వ్యాఖ్యాత, కార్యక్రమ నిర్వాహకులు తేరాల వీరభద్రరావు నవల ధారావాహిక తీరు తెన్నులను కళ్లకు కట్టినట్లు వ్యాఖ్యానం చేశారు రచనల సారాంశము పాటల రూపంలో సాగిన సాహిత్య ప్రాంగణం అందరిని మంత్రముగ్ధులను చేసింది నవలను రచించిన అవ్యక్త అమ్మమ్మ తాతయ్య తాటిపల్లిరాజేశ్వరి శంకర్ బాబుల ఆశీర్వచన పాట అవయుక్త గెల్లా నీ తాతనోయి ...నా మదిని కదిలించే ఉయ్యాలఓయీ.. రాజరాజేశ్వరి శంకరుల ఆశీస్సు నీ వెంట ఎప్పుడూ నిండు గుండెను... తాటిపల్లి వారి ఆశీస్సులమ్మ అందుకో తాతయ్య అమ్మమ్మ మనస్సు... అనే పాట,వారి సంతోషానికి, పిల్లల విద్యోన్నతి ఆనందానికి అవధులు ఆకాశానంటాయి.ఈ సందర్భంగా సమావేశ సభాస్థలిలో జరిగిన ఆధ్యాత్మిక సాంస్కృతిక విద్యా కార్యక్రమాలు అమృత వర్ధిని సంగీత గాన కచేరి ప్రముఖ్ అలిపి రెడ్డి ఉదయభాస్కర్ శిష్య బృందం, శ్రీ సరస్వతీ శిశు మందిర్ కూలి లైన్ పాఠశాల ఆచార్యులచే ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక నృత్య సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.పారిషియన్ మాయావి అదృశ్యాలుగా తెలుగు వాఖ్యాన సంపుటి పారిషియన్ గత ప్రస్తుత చరితాన్ని ఇప్పటి అప్పటి కాలగమనాన్ని గత ఛాయాచిత్రాల ద్వారా పారిషియన్ మాయావి అదృశ్యాలుగా రచయిత్రికుమారి అవ్యక్త ఇంగ్లీషు పదగుంభాలను తెలుగులో పదిలపరచబడిన తీరుతెన్నుల వాఖ్యానం పలువురిని ఆకర్షించింది.కుమారి అవ్యక్త నవల రచనను సంతోష సంబరాలతో తాతయ్య అమ్మమ్మలు జరుపుకునే తీరుతెన్నులు అందరూ అనుసరించే విధంగా కార్యక్రమం అలరించింది. విద్యా సంస్కర్త లు ముఖ్య అతిథులు రచయిత్రి కుమారి అవ్యక్తనుఆశీర్వదిస్తూ ప్రశంసా ప్రసంగాలు చేశారు నవలా రచయితగా మిస్ టీన్ గా ప్రశంసలు అందుకున్న రచయిత్రి అవ్యక్త మనవరాలు గా జన్మించటం అదృష్టం అంటూ పేర్కొంటూ ప్రసంగించే అమ్మమ్మా తాతయ్యల, నానమ్మ తాతయ్యల సందర్భ ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి నవల రచనను, అధ్యాయాలు గా,పాటల రూపంగా అందించిన రామానుజమ్ ఆర్ ఎస్ ఆచార్య ను నవలా రచయిత్రి అవ్యక్త తాతయ్య వసుంధర షాపింగ్ మాల్ చైర్మన్ తాటిపల్లి శంకర్ బాబు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె ఛారిటీ చైర్మన్ కే వి రంగా కిరణ్, రాజకీయ సంఘ సంస్కర్తలు నాగ సీతారాములు, ఆళ్ల మురళి,తూము చౌదరి, ఛాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరి శ్రీనివాస్, నాగేంద్ర త్రివేది, గుడాల అచ్యుత రావు, బోగ నారాయణ,అయిత ప్రకాష్ రావు,కూర శ్రీధర్, కంభంపాటి రమేష్, దార రమేష్,వందనము శ్రీధర్, గునిపాటి ఆనంద్, రాజేంద్ర అగర్వాల్,సరంజన్ అగర్వాల్ , భజరంగ్ అగర్వాల్ విద్యా సంస్క ర్త అబ్దుల్ బాసిత్ ,డాక్టర్లు,న్యాయవాద ప్రముఖ్ పలివెల సాంబశివరావు,పలువురు విద్యావేత్తలు, విశ్రాంత మండల అధికారి విద్యా ప్రముఖ్ డాక్టర్ ప్రభుదయల్, సంఘ ప్రముఖ్ లు పిల్లి రాజేశ్వరరావు,గుర్రం వెంకటరెడ్డి, వాసవీ క్లబ్ సంచాలకులు, దేవీ వాసవీ కన్యకా పరమేశ్వరి పరివార మహిళా సమితి, ఉపాధ్యాయులు,రచయితలు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆచార్యులు స్రవంతి, సాహితీ కల్పనలు,ఆచార్యబృదం పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీనివాసగిరి పాదాల మండపం వద్ద "స్వామివారి ఉత్తర ద్వార దర్శనం"



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పట్టణ పరిధిలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) భక్త సమాజ మండలి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం వేద పండితులు తోలేటి నగేష్ శర్మ మంత్రోచ్ఛరణలతో తెల్లవారు ఝామున ఉదయం 5-20 ని?లకు పాదాల మండపం వద్ద స్వామి వారు "ఉత్తర ద్వారం" ద్వారా భక్తులకు దర్శనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షులు ఊకె భద్రయ్య, ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీలత, కోశాధికారి పిట్ట లక్ష్మీరెడ్డి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఆరుట్ల లక్ష్మణాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ, బండి నారాయణ, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, ఉప కోశాధికారి ధనుకోటి వెంకటేష్, మైనేని మోహన్రావు, కిలారు పురుషోత్తం, ఉపాధ్యక్షులు చనుమోలు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు గడ్డం వెంకట సుబ్బయ్య, సిలుమోజు రాజ సురేంద్రచారి, భక్త సమాజ మండలి కౌన్సిల్ సభ్యులు కంఠాల వెంకటేశ్వరరావు, వెంకట్రెడ్డి, సేవాదళ్ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వార దర్శనానికి గ్రామస్తులు భక్తులు పోటెత్తారు. జమలాపురం గ్రామానికి చెందిన ఖమ్మం కేయన్నార్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచి తుళ్లూరు నిర్మల కుమారి దంపతుల వితరణతో స్వామి వారిని అమ్మ వార్లను ఎంత సుందరంగా ప్రత్యేక అలంకరణ చేసి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ వేత పండితులు విజయకృష్ణ చక్రధర్ ల ఆధ్వర్యంలో దాతలు కోటేశ్వరరావు నిర్మల కుమారి దంపతుల ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. స్వామి వారి గోవింద మాలలు ధరించి ఇరుముడాలతో వచ్చిన స్వాములకు దర్శనం కల్పించారు.



తెల్లవారుజామున నుండే గ్రామస్తులు,సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శనానికి క్యూలైన్లో వేసి ఉన్నారు. గోవింద నామస్మరణ లతో ఆలయ ప్రాం తం మారుమరోగింది. ప్రధాన అర్చకులు శ్రీనివా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ 24 ఏకాదశిలలో ధనుర్మాసంలో వచ్చే ఏకాదశి అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ముక్కోటి ఏకాదశి హిందువులకు ఎంతో పవిత్రమైనదని, ఈరోజు స్వామివారిని దర్శనం చేసుకుంటే ముక్కోటి దేవతలను చేసుకున్నంత పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. సూర్యుడు దక్షణాయ నమః నుండి ఉత్తరాయణం మనకు ప్రవేశించే మొదటి రోజు వచ్చే ఏకాదశి ముక్కోటి అని తెలిపారు. మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల మంది దేవతలతో కలిసి వచ్చి భక్తులకు దర్శనం ఇస్తాడని,అందుకే దీనికి ముక్కోటి అని పేరు వచ్చిందన్నారు.వైకుంఠ దర్శనంతో ఎన్నాడే పలు సమస్యలకు పరిష్కారం అ వుతాయని అన్నారు.

## ఉస్మానియా యూనివర్శిటీ నుండి ఇంజనీరింగ్ విభాగంలో పట్టా పొందిన గుదిమళ్ల యువతి రజియా

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



అకాడమిక్ ప్రతిభ ,వ్యక్తిగత గర్వానికి నిదర్శనంగా నిలిచే ఘట్టంలో ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ళ గ్రామానికి చెందిన రజియా బేగంభారత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ విజయవంతంగా సాధించారు.డిజైన్ ఆఫ్ ట్రాన్స్ఫార్మర్ లెస్ గ్రిడ్ కనెక్టెడ్ ఇన్వర్టర్ టోపాలజీ విత్ అడ్వాన్స్డ్ కంట్రోల్ స్ట్రాటజీస్ ఫర్ లీకేజ్ కరెంట్ రిడక్షన్ అనే పరిశోధన గ్రంథాన్ని డాక్టర్ జే. ఉపేందర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో సమర్పించారు. ఈ పరిశోధనలో తనకు తోడుగా ఉన్న తన సూపర్వైజర్ కు ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ ప్రయాణంలో ముందు నుంచి తోడుగా ఉండి నిలిచిన తన తల్లిదండ్రులు మహబూబ్ హుస్సేన్, జహరబి కి, తన భర్త డాక్టర్ చేకూరి సుధాకర్ తన పిల్లలకు ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యులు డాక్టర్ చేకూరి రమేష్ చైతన్యలతో పాటు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**-ఖమ్మం రూరల్ మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం**

**-ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం రూరల్ మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణపురం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోళ్ళపాడు నందు గొల్లపాడు సెక్టార్ అంగన్వాడి టీచర్ల కు బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ, బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని ఇటీవల కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు . ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు జరుగుతుందని దానిలో భాగంగానే ఖమ్మం రూరల్ మండలంలో బాల్య వివాహాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించడం జరుగుతుందని తెలిపారు.బాల్య వివాహాలు అనేవి బాలికల




యొక్క విద్య ఆరోగ్యం జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని అంగన్వాడీ టీచర్లు కిశోర బాలికలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను చట్టపరంగా తీసుకునే చర్యలను తెలియజేయడం ద్వారా బాల్యవివాహాలను నిర్మూలించవచ్చు అని అన్నారువందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు ప్రభుత్వ అధికారులు యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారాన్ని బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బాలబాలికలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారుబయిన,ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, గోళ్ళపాడుసెక్టార్ అంగన్వాడీ టీచర్లు, కేజీబీవీ స్పెషల్ అధికారిని అస్మ, గోళ్ళపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ళ వేడుకను జయప్రదం చేయండి

**– సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న సిపిఐ 100 సంవత్సరాల వేడుకను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాగా హేమంతరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం గ్రామంలో సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిసెంబర్ 26న నిర్వహించాల్సిన వేడుకలు వాయిదా పడ్డాయి అన్నారు. కావున నిర్వహించబోయే వేడుకలకు సిపిఐ శ్రేణులను చేస్తూ ఊరురా ముమ్మర ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ వందేళ్ళ సుదీర్ఘకాలంలో సిపిఐ చేసిన పోరాటాలు సాధించిన హక్కులను నేటి తరానికి చాటి చెప్పాలన్నారు. ఇతర దేశాల నుంచి కమ్యూనిస్టు నాయకులు హాజరవుతున్నారని, ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఉండబోతున్నట్లు తెలిపారు. ఈ వేడుకను చూసే అవకాశం మరలా 100 సంవత్సరాల తర్వాతే వస్తుందని, అటువంటి వేడుకను చూసే భాగ్యం మన కలగడం అదృష్టంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, గ్రామ సర్పంచ్ చుండూరి సృజన , సీపీఐ నాయకులు పెండ్లి నర్సిరెడ్డి, కళ్లెం ముత్తయ్య, కళ్లెం సీతయ్య, కొమరాబాత్తిని వెంకటరత్నం , కొమరబత్తిని అన్నమ్మ , కళ్లెం వీరయ్య, దారుమల నాగయ్య, వీ. రామాచారి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పసుమర్తి 60వ జన్మదిన వేడుకలు"

**వేంసూరు, సూర్య దినపత్రిక. డిసెంబర్ 30.**



ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు,వేంసూరు మండల వైస్ ప్రెసిడెంట్ పసుమర్తి శ్రీనివాసరావు 60 వ జన్మదిన వేడుకలను మంగళవారం వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మండల అధ్యక్షులు నడిపల్లి వాసుదేవరావు (చిన్నబుజ్జి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పసుమర్తి కేక్ కట్ చేసి పంచి పెట్టారు.శ్రీనివాసరావు కు ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వాసుదేవరావు మాట్లాడుతూ కుల దైవం జగన్మాత వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా ఆశీస్సులతో చల్లని దీవెనలతో ఆయురారోగ్యాలతో శ్రీనివాసరావు జీవించాలని ప్రార్థించారు.నిరంతరం జాతోద్ధరణకు తపించే దృక్పథం కలిగిన వ్యక్తి పసుమర్తి అని కొనియాడారు.ముందుగా శ్రీనివాసరావు కు శాలువ కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో: ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా నేతలు కొణిజర్ల రాంబాబు,కొణిజర్ల వెంకటేశ్వరరావు,మండల యువ నాయకులు యశోద హరి రామకృష్ణ,కొత్తా రామారావు,పసుమర్తి స్నేహితులు,జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్, వెంకటేశ్వరి,పద్మావతి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు



**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**-ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం....**
**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిలి**
**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీలో ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్ నిర్మాణ పనులకు, సాయి గణేష్ నగర్ లోని ఎన్.ఎస్.పి. కాల్వపై రూ. 15.70 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్, పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో 2 కల్వర్ట్ లు, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో అవసరమైన సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామని, దాంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేసి ఏదులాపురంను రాష్ట్రంలోనే ఒక రోల్





మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తామని తెలిపారు. శాశ్వతంగా త్రాగునీటి తో సహా స్థానికంగా కావలసిన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమ వారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో పాలేరు నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేయడంతో పాటుగా ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పోలేపల్లి డబల్ బెడ్ రూంల 56 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ కిషోర్, దివ్య, వెంపటి రవి, అంబటి సుబ్బారావు, కర్లపూడి భద్రకాళి,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు

**- ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువజన కార్యకర్తలది.**
**- పసుమర్తి విశ్వనాథ్.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లే బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలదేనని సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ అన్నారు.మంగళవారం పెనుబల్లి ఆర్యవైశ్య భవన్ లో పసుమర్తి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ సత్తుపల్లి నియోజక వర్గస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా యడ్లపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో నిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం నుండి నేటి సన్న బియ్యం వారికి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే సొంతం అని వారు కొనియాడారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ గృహాలు, సన్న బియ్యం, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.పసుమర్తి విశ్వనాథ్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మట్టా రాఘమయి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిందిగా వారు కమిటీలను స్పష్టమైన ప్రణాళికతో కూడిన కార్యచరణను వివరించారు. మండలాల భారీగా యువజన కాంగ్రెస్లో ఖాళీ పదవులను కొత్తవారిని ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# మతోన్మాద రాజకీయాన్ని తిప్పికొట్టేందుకు కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- కార్పొరేషన్ మునిసిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలి,- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.....**
**- స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాలతో ప్రజా పోరాటాలను పెంపొందిద్దాం**
**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.**
**- సిపిఎం పాలేరు డివిజన్ విస్తృత స్థాయి సమావేశంలో వక్తల పిలుపు.**

**తిరుమలాయపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**
కేంద్రంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ఆలంబిస్తున్న మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఎం కార్యకర్తలు సమశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. పిండిప్రోలు గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ అధ్యక్షతన జరిగిన పార్టీ పాలేరు నియోజకవర్గ విస్తృస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ పార్టీ ఒకవైపున ప్రజల పైన ఆర్థిక బారాలు మోపుతూ మరొకవైపున మతోన్మాద రాజకీయాలు చేస్తుందని ఆయన అన్నారు. ప్రజలు ఆర్థిక భారాలు మోయలేక ఉద్యమాలకు రాకుండా మతోన్మాద మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతుందని, ఆ మత్తులో ప్రజలను ఉంచి రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ ను సైతాధికంగా ఎదుర్కోవటం కోసం సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని, మరొక పక్క వస్తున్న సమస్యలపై సమస్యల పోరాటాలకు కూడా సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని, హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో సిపిఎం కు మద్దతు గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం పార్టీలో గెలిచిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు మరియు పోటీ చేసిన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలేరు డివిజన్ వ్యాప్తంగా 8 సర్పంచులు ఏడుగురు ఉప సర్పంచ్లు 100కు పైగా వార్డులు గెలుచుకున్నామని, అనేక ప్రలోభాలు పెడుతున్నప్పటికీ పోరాడే వాడి కోసం ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన నాయకులందరూ ఆ పదవి ప్రజల కోసం ఉపయోగించాలని ఆయన అన్నారు. మంచి పరిపాలనందించి సిపిఎం వారసత్వాన్ని గతంలో ప్రజాప్రతినిగా పనిచేసిన వారి వారసత్వాన్ని పెంచాలని ఆయన ఈ సందర్భంగా గెలిచిన ప్రజాప్రతిని సూచన చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ





కేంద్ర కమిటీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఇచ్చే పిలుపులను పాలేరు నియోజకవర్గం వ్యాప్తంగా అమలు చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని, స్థానిక ఎన్నికల్లో ప్రజలు తీర్పుతో మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి రానున్న ఎన్నికల్లో సిపిఎం కి మరిన్ని స్థానం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని అనిపిస్తుంది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.. ఈ విస్తృత సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు కొమ్ము శ్రీను, నంద్ర ప్రసాద్, సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మల్లెల స సుమంతరావు, కె.వి.రెడ్డి, దాసరి మహేందర్, పుల్లూరి నాగేశ్వరరావు, పద్మనాభుల సుధాకర్, బింగి రమేష్, వెంకన్న, తెగినాటి మంగ తాయారు, సుగుణమ్మ, గెలిచిన సర్పంచులు పిండిప్రోలు సర్పంచ్ కామల్ల సువార్త ఆరంపల వినోద ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్ లతో పాటుగా పార్టీ డివిజన్,మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు, పార్టీ ముఖ్యులు మొత్తం 700 మంది పైగా పిండిప్రోలు గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి రామనబోయిన రవి చల్లా వెంకటేశ్వర్లు దొండేటి నిర్మల్ రావు పిట్టల పాపారావు పప్పుల ఉపేందర్ పప్పుల ప్రసాద్ కాంపాటి బాబురావు దాసరి మహేందర్ కొత్తపల్లి వెంకన్న కామల్ల వీరభద్రం పప్పుల చిన ఉపేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు వశపొంగు వీరన్న బండారు సైదులు నేరుసుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.